నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్-ములుగు

శనివారం ఆగస్టు 10, 2024

www.navatelangana.com

ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలి

జిల్లాలో 3600ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యం

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

నవతెలంగాణ-సంగెం

ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం సంగెం మండలం గవిచర్ల సమీపంలోని రామచంద్రపురంలో ఆయిల్ ఫామ్ క్షేత్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఆయిల్ ఫామ్ మొక్కలను నర్సరీల్లో విస్తృతంగా పెంచుతున్న రైతులను సాగు తీరు తెన్నులపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3600ఎకరాల్లో ఆయిల్ పామ్



సాగు చేయాలని లక్ష్యంగా ఎంచుకున్నామన్నారు. ఆయిల్‌ఫామ్ సాగుతో తక్కువ పెట్టుబడితో రైతులు ఎక్కువ లాభాలు ఆర్జించేందుకు అవకాశం ఉందన్నారు. పంట కాపు దశలో వచ్చిన తర్వాత ఏడాదిలో ఎకరానికి రూ.లక్ష వరకు లాభం రానుందన్నారు. రైతులు సాంప్రదాయ పంటలకు బదులుగా అధిక లాభాలు అందించే ప్రత్యామ్నాయ పంట సాగుపై దృష్టి సాధించాలన్నారు. ఆయిల్ పామ్ వల్ల కలిగే లాభాల గూర్చి రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తూ ఆసక్తి అనుకూల పరిస్థితులు కలిగి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసేలా చూడాలని సందర్భంగా వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులను సూచించారు. ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తూ రాయితీలను ఇస్తుందని తెలిపారు. రైతు వేదికల్లో సమావేశాలు నిర్వహించి ఆయిల్ పామ్ సాగు చేసేలా ఏఈఓ లు రైతులకు వివరించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాస రావు, ఆయిల్ ఫామ్ కంపెనీ జీఎం సతీష్ ఉద్యానవన శాఖ అధికారులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పొదుపుపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-పర్వతగిరి

వ్యవసాయ పంపు సెట్ల వద్ద భద్రత నియమాలు పాటించాలని పర్వతగిరి ఏడిఈ చంద్రమౌళి తెలిపారు. మండలంలోని పర్వతగిరి, ఏనుగల్లు గ్రామాల్లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యుత్ శాఖ-పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు విద్యుత్ వాడకంలో, వ్యవసాయ పంపుసెట్ల వద్ద పాటించా



ల్సిన భద్రత నియమాలు, విద్యుత్ పొదుపుతో పాటు కెపాసిటర్ల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ బిక్షపతి, ఏనుగల్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవి, రైతులు పాల్గొన్నారు.

'పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలి'

నవతెలంగాణ-నర్సంపేట

జనగాం పోలీస్ స్టేషన్లో ఒక కేసు విషయంలో మాట్లాడటానికి వెళ్లిన అమతరావు, కవిత న్యాయవాద దంపతులపై దాడి చేసిన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. న్యాయవాదులపై దాడిని నిరసిస్తూ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు



రెండు రోజుల బంద్ లో శుక్రవారం కోర్టు విధులు బహిష్కరిస్తూ నిరసన తెలిపారు. దాడికి పాల్పడిన పోలీసులపై కేవలం సస్పెండ్ చేసి చేతులు దులుపుకోవడం సరైంది కాదన్నారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్టపాక రవి, సీనియర్ న్యాయవాదులు పింగళి మాధవ రావు, తండ సారంగపాణి, తొగరు నర్సింహారెడ్డి, ఆర్ లక్ష్మీ నారాయణ, మోటురి రవి, అంబటి రాజు కుమార్, కొంగరి రాజు, కంసానీ అశోక్, బొడ్డుపేల్లి అజయ్, పొనుగోటి అజయ్, పండుగ శ్రీనివాస్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

మేయర్‌ను కలిసిన అధికారులు

నవతెలంగాణ-వరంగల్

సాధారణ బదలీలలో భాగంగా జిడబ్ల్యూ ఎంసీ కార్యాలయానికి నియమించబడిన పలు విభాగాల అధికారులు బాధ్యతలు చేపట్టారు. బల్దియా అదనపు కమిషనర్ రాజేందర్‌రెడ్డి, డీసీపీ రవీందర్ రాడికార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ హేమ భాను అసిస్టెంట్



ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ప్రతిభ శుక్రవారం ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ గుండు సుధారాణిని మర్యాదపూర్వక గా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీక రించిన అధికారులకు మేయర్ శుభాకాంక్షలు తెలిపారు.

రుణమాఫీ రైతన్నలకు వరం

చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి

నవతెలంగాణ-చెన్నారావుపేట

రుణమాఫీ రైతులకు వరం లాంటిదని చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట సొసైటీ కార్యాలయం ఆవరణలో రుణమాఫీ పొందిన రైతులకు పంట రుణాల రెన్యువల్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీలో రైతులు తీసుకున్న పంట రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి రూ.1లక్షా



50వేల వరకు రుణమాఫీ చేశారన్నారు. రుణమాఫీకి సంబంధించిన పంట రుణాల రెన్యువల్ చెక్కులను రైతులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 2024-25సంవత్సరానికి గాను పంట రుణాలను రెన్యువల్ చేసుకొని సంఘ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. సొసైటీ పరిధిలోని రైతులు పంట రుణాలను గ్రామాల వారిగా రెన్యువల్ చేసుకోవాలని చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి కోరారు. సోమవారం అక్కల్‌చెడ, అమీనాబాద్, కోనాపురం, మంగళవారం మగ్దుంపురం, జల్లి, కొత్తూరు, బుధవారం చెన్నారావుపేట, ఎల్లాయ గూడెం, గురువారం ఉప్పరపల్లి, రాగంపేట, శుక్రవారం రాజపల్లె, ముదిగొండ, శనివారం పాపయ్యపేట, చంద్రుగొండ గ్రామాల రైతులకు రెన్యువల్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు పట్టా పాస్ పుస్తకం జిరాక్స్, వన్ బి, ఆధార్ జిరాక్స్, రెండు పాస్ ఫోటోలు, ఈసి తీసుకొని వచ్చి పంట రుణాలను రెన్యువల్ చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాదు మధుసూదన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు మజ్జిగ రాంబాబు, జంగిలి రాజు, ఇస్లావత్ గోపి, గూల్ల కవిత, ఎడ్ల మంజుల నారాయణరెడ్డి, సొసైటీ సీఈవో చిట్టె రవి, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

సీఆర్పీఎఫ్ బెటాలియన్ ఆధ్వర్యంలో సివిల్ యాక్షన్ ప్రోగ్రాం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం సిఆర్పిఎఫ్ డి/58 బెటాలియన్ ఆధ్వర్యంలో సివిల్ యాక్షన్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుత్తికోయలకు దైనందిన జీవితంలో ఉపయోగపడే వస్తువులు కుట్టు మిషన్లు, సైకిల్ వాటర్ ట్యాంక్ అందజేశారు. పసర పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన యువ



తకు వాలీబాల్, బాస్కెట్ బాల్, క్యారం బోర్డులను అందించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఓఎస్‌డి మహేష్, ములుగు డీఎస్పీ రవీందర్, సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ ప్రసాద్ పసర సీఐ జి రవీందర్, ఎస్సై కమలాకర్ పాల్గొన్నారు.

డీఎస్‌డబ్ల్యూఓ ఎమ్మార్పీఎస్ నాయకుల సత్కారం

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా ఏఎస్ డబ్ల్యూఓ గా విధులు నిర్వహిస్తున్న భానోత్ లక్ష్మణ్ కి డిఎస్డబ్ల్యూఓగా ఇన్చార్జి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జన్ను రవి మాదిగ, చుంచు రవి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నదునూరి రమేష్, ఓరుగంటి విజయ్ కుమార్ లు శుక్రవారం శాలువతో సత్కరించారు.

శంకరయ్య ఆశయ సాధన కోసం పోరాటాలు కొనసాగించాలి

సంస్మరణ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-వరంగల్ డెస్క్

వాజేడు మండలంలో గిరిజన గిరిజనేతర సమస్యలపై, వ్యవసాయ కార్మికుల, రైతుల సమస్యలపై పోరాటం చేసారని, నీతికి నిజాయితీకి మారుపేరుగా శంకరయ్య ఉన్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన శంకరయ్య సంస్మరణ సభలో వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. రానున్న కాలంలో పేదలు ఆదివాసీల సమస్యలపై పోరాటం చేయటమే శంకరయ్యకు ఇచ్చే



గనమైన నివాళి అని అన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామక్రిష్టారెడ్డి మాట్లాడుతూ శంకరయ్య ఏజెన్సీ ప్రాంత సమస్యలపై పోరాడిన వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబాశివ, ఆదివాసీ నాయకులు ఎట్టి లక్ష్మయ్య, నాయకులు తోలెం ముత్తయ్య, గుగ్గిళ్ల దేవయ్య పెదం రమాదేవి, పాయం కుమారి కారం భూలక్ష్మి, మోడెం రవీందర్, తుమ్మ దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

'పశ్చిమ'లో 1,200 'డబుల్స్' పంపిణీకి రంగం సిద్ధం

నాటి పేదలకు న్యాయం జరిగేనా..?

నేటికీ ప్రారంభం కాని 225 ఇండ్ల నిర్మాణం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బాలసముద్రం అంబేద్కర్‌నగర్, న్యూశాయంపేటలో నిర్మించిన డబుల్ బెడ్రూంలను పంపిణీ చేయడానికి అధికార యంత్రాంగం రంగం సిద్ధం చేస్తుంది. 'పశ్చిమ' నియోజకవర్గంలో 1,200 డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణానికి రూ.69.60కోట్లను నాటి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు డబుల్స్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసినా గత కొన్నేండ్లుగా వీటిని లబ్దిదారులను గుర్తించి పంపిణీ చేయలేదు. దీంతో సీపీఐ(ఎం) హన్మకొండ జిల్లా నేతృత్వంలో గత కొన్ని రోజులుగా బాలసముద్రం అంబేద్కర్‌నగర్‌లో ఆందోళన కార్యక్రమాలను నిర్వహించి డబుల్ బెడ్రూం ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేసిన విషయం విదితమే. బాలసముద్రంలోని అంబేద్కర్ నగర్, జితేందర్‌సింగ్ నగర్‌లలో గతంలో సీపీఐ(ఎం) నాయకత్వంలో నిరుపేదలు గుడిసెలు వేసుకొని 24ఏండ్ల పాటు అక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న విషయం విదితమే. ఈ క్రమంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గుడిసెలు వేసుకున్న నిరుపేదలకే డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించి ఇస్తామని హామినిచ్చి వారిని అక్కడి నుండి బయటకు తరలించి అదే స్థలంలో డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించారు. నాడు స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న నిరుపేదలకు ఇప్పుడు ఈ డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేస్తారా? లేదా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పేదలను ఖాళీ చేయించి పదేండ్లు కాగా, డబుల్ బెడ్రూం ఇండ్ల పనులు పూర్తయి రెండు, మూడేండ్లు పూర్తయినా వాటిని పంపిణీ చేయకపోవడంతో పేదలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. హన్మకొండ జిల్లాలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 1,505 డబుల్ బెడ్రూం ఇండ్లను నాటి ప్రభుత్వం కేటాయించింది. ఇందుకుగాను 1,425 ఇండ్లను జిల్లా కలెక్టర్ మంజూరు చేశారు. మొత్తం ఈ డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణానికి రూ.81.53 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టారు. ఇప్పటి వరకు రూ.71.44 కోట్లను ఖర్చు చేశారు. 1,200 డబుల్ బెడ్రూం ఇండ్లకు టెండర్లు ఖరారు చేశారు. ఈ మేరకు 1,200 ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయడం జరిగింది.



లబ్దిదారుల ఎంపికపై సందేహాలు..

గతంలో బాలసముద్రంలోని అంబేద్కర్ నగర్, జితేందర్‌సింగ్ నగర్‌లలో సీపీఐ(ఎం) నేతృత్వంలో 1990లో సుమారు 10 ఎకరాల్లో నిరుపేదలు గుడిసెలు వేసుకున్న విషయం విదితమే. ఈ పోరాటంలో 350మంది నిరుపేదలు నాడు భూపోరాటంలో పాల్గొన్నారు. అనంతరం ఈ సంఖ్య 592 మందికి చేరింది. 2014లో 30-40 గజాల్లో వున్న నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించి ఇస్తామని, తొలుత మీకే ప్రాధాన్యతనిస్తామని చెప్పి వారందరినీ ఖాళీ చేయించి అదే స్థలంలో 592 డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించారు. నాడు కలెక్టర్ ఆధ్వర్యంలో వరంగల్, హన్మకొండ ఎమ్మార్వోలు, 12 మంది ఆర్‌ఐలు, వీఆర్ఎలు, పోలీసు అధికారులంతా కలిసి ప్రతి గుడిసె ముందు లబ్దిదారులను నిల్చోపెట్టి ఫోటోలు తీసి 594మంది జాబితాను రూపొందించారు. ఈ జాబితాలోని వారందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) హన్మకొండ జిల్లా శాఖ డిమాండ్ చేస్తుంది.

నేటికీ ప్రారంభం కాని 225 ఇండ్ల నిర్మాణం

మరో 225డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం పనులు నేటికీ ప్రారంభించలేదు. ఈ డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం న్యూశాయంపేటలో చేపట్టాల్సి వుంది. న్యూశాయంపేట ప్రాంతంలోనే ఈ ఇండ్ల నిర్మాణం జరగాల్సి వుంది. పలు న్యాయపరమైన వివాదాల నేపథ్యంలో ఈ ఇండ్ల నిర్మాణం ప్రారంభం కాలేదని తెలిసింది. ఏదేమైనా అంబేద్కర్‌నగర్, జితేందర్‌సింగ్ నగర్ నేతలు, అధికారులు ఇచ్చిన హామి మేరకు ఆ ప్రాంతాన్ని ఖాళీ చేసి గత 10ఏండ్లుగా కిరాయి ఇండ్లలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ఈ ఇండ్ల నిర్మాణం పూర్తయి రెండు, మూడేండ్లు గడిచినా లబ్దిదారులకు పంపిణీ చేయకుండా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర జాప్యం చేసింది. ఈ మేరకు గుడిసెవాసులు తీవ్ర వ్యయప్రయాసాలకు గురయ్యారు. ఇప్పటికైనా వెంటనే నాడు ఆ ప్రాంతంలో నివసించిన 594మందికే డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేయాలని గుడిసెవాసులు డిమాండ్ చేస్తున్నారు.



సీపీఐ (ఎం) నేతృత్వంలో రిలే దీక్షలు

అంబేద్కర్‌నగర్, జితేందర్‌సింగ్ నగర్‌లలో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణానికి ముందు స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న పేదలకు వెంటనే డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎం) హన్మకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జూలై 31వ తేదీ నుంచి ఆగస్టు 4వ తేదీ వరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ నేత తోట పవన్ దీక్షలను సందర్శించి విదేశాల్లో వున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో వీడియో కాల్ మాట్లాడించారు. ఈ సందర్భంగా తొలుత ఈ స్థలంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న వారికే డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేస్తామని హామినిచ్చారు. ఈ మేరకు సీపీఐ(ఎం) రిలే దీక్షలను విరమించారు.

ఎమ్మెల్యే హామి నిలబెట్టుకోవాలి

బాలసముద్రంలోని అంబేద్కర్‌నగర్, జితేందర్‌సింగ్ నగర్‌లలో 30ఏండ్ల క్రితం సీపీఐ (ఎం) నేతృత్వంలో భూపోరాటంలో భాగంగా నిరుపేదలు గుడిసెలు వేసుకున్నారు. వారందరికీ హామినిచ్చి నాడు డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించి మీకే ఇస్తామని హామినిచ్చి ఖాళీ చేయించారు. ఆ హామిని అమలు చేసుకోవడానికి 10 ఏండ్లు పట్టింది. ఇప్పుడు ఈ ప్రాంతంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను నాడు గుడిసెల ముందు ఎవరినైతే ఫోటోలు తీసి 594మంది జాబితాను రూపొందించారో, వారికే డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేయాలి. ఈ మేరకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి విదేశాల్లో వున్న కాంగ్రెస్ నేతలు రిలే దీక్షల సందర్భంగా ఆయన మాతో మాట్లాడి హామినిచ్చారు. ఆ హామి మేరకు 594 మందికి వెంటనే డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేయాలి.

మంద సంపత్ (సీపీఐ (ఎం) జిల్లా నాయకులు)

ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

ఆదివాసుల ఆధ్వర్యంలో ములుగులో భారీ ర్యాలీ

నవతెలంగాణ-ములుగు

షెడ్యూల్ తెగ (ఎస్టీ)ల వర్గీకరణ తప్పదని ముందుకు వచ్చి మద్దతు పలికిన రాజకీయ పార్టీలకే భవిష్యత్తు ఉంటుందని ఆదివాసీలు హితవు పలికారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆదివాసి ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలో డీఎల్ఆర్ గార్డెన్ నుంచి గిరిజన భవన్ వరకు ర్యాలీగా వెళ్లి మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గిరిజన భవన్‌లో జెండా వితరణ చేసి కొమురం భీమ్‌కి నివాళులు అర్పించారు. అనంరతం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథులుగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సూర్య మాట్లాడారు. తెలంగాణలో ఆదివాసుల పరిస్థితి అత్యంత దయనీయంగా తయారయిందని, ఉద్యోగ, ఉపాధి పోడు భూములు, ప్రమోషన్లు, విద్య తదితర రంగాల్లో ఎస్టీ జాబితాలో ఉన్న ఇతర మైదాన ప్రాంత వర్గాల వారు ముందుకు వెళ్తుంటే అడవిని నమ్ముకున్న ఆదివాసీలు మాత్రం వెనుక పడిపోవడం బాధాకరమన్నారు. మేము ఎవరికీ వ్యతిరేకం కాదని, రాజకీయ నాయకులు, ఇతర కుల సంఘాలు అర్థం చేసుకోవాలని కోరారు. ఆదివాసీలను గుర్తించి మంచి నిర్ణయం తీసుకున్న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సభ్యులందరికీ వారు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు మంకిడి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరం రవికాంత్, తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు వజ్జ రాజు, కార్యక్రమ స్పెషల్ ఆఫీసర్ కల్తీ శ్రీనివాస్, ఉద్యోగ సంఘం కార్యదర్శి గడ్డం లక్ష్మినారాయణ, ఉద్యోగుల సంఘం పోడుదెబ్బ అధ్యక్షులు గొల్ల కుమార్, మహిళా ప్రధాన కార్యదర్శి కుంజ అనసూయ, ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోలం వెంకటేశ్వర్లు, ఆదివాసి పోలీస్ సంక్షేమ సంఘం కొమరం నాగేశ్వరరావు, ఆదివాసి రిటైర్డ్ ఎంప్లాయిస్ అధ్యక్షులు మొలకం గంగయ్య, ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు కొట్టం వెంకటేశ్వర్లు, ములుగు టౌన్ ప్రెసిడెంట్ ఈక కుమార్, కోశాధికారి అల్లం భాస్కర్, ఉపాధ్యక్షులు వాసం నారాయణ, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు వాసం రమీజ్, ప్రధాన కార్యదర్శి కల్తి రంజిత్ దబగట్ల సరస్వతి, తవిటి లక్ష్మి, కోట సంపత్, భారీ సంఖ్య లో ఆదివాసు లు పాల్గొన్నారు.

ఆదివాసీ నాయకపోడు సేవాసంఘం ఆధ్వర్యంలో..

ఆదివాసి నాయకుడు సేవా సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ ఆధ్వర్యంలో ఆదివాసి నాయకుడు గట్టమ్మ దేవాలయం వద్ద ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో ఉన్న విజ్ఞానవేత్తలు ఆదివాసి సంరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఆదివాసీ నాయకపోడు సేవాసంఘం గట్టమ్మ పూజారి కొత్త సదయ్య, అరిగెల సమ్మయ్య, కొత్త రమేష్, కొత్త లక్ష్మయ్య, ఆకుల మొగిలి, కొత్త రవి, కొత్త సారయ్య ఆకుల రాజు చిర్రా మహేందర్, అచ్చ లక్ష్మన్, చిర్రా మురళి, అరిగెల శ్రీధర్, కొత్త రాజ్‌కుమార్, అచ్చ రాజు, కొత్త సమ్మయ్య, అచ్చ సాంబయ్య, చిర్రా రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి : మండలంలో అన్ని రాజకీయ పార్టీల నేతలు, ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు పుర వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించి ఆదివాసీల హక్కుల సాధనకు పోరాటాలే మార్గమని పిలుపునిచ్చారు. ఆదివాసి రాష్ట్ర నాయకులు, తాడ్వాయి తహసిల్దార్ తోట రవీందర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అవిలయ్య, మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర,



మేడారం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అర్రెం లచ్చు పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి కషి చేస్తుందని, వారి వికాసానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాయని తెలిపారు. గిరిజనులు సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ప్రదర్శన నత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సుహాసిని, కొర్నెబెల్లి గణేష్, కాక నర్సింగ్‌రావు, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు మోకాళ్ల వెంకటేష్, ఆదివాసి నాయకులు తాటి నరేష్ పాలెం కోటేశ్వరరావు, ఊకే రామన్న, మంత్రి ప్రశాంత్ నరసింహ స్వామి మల్లెల రాంబాబు చంద మహేష్, మాల మహానాడు అధ్యక్షులు శెట్టిపల్లి రామకష్ణ, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట :ఆదివాసీలకు ఐక్యంగా ఉండి చట్టాలను సంరక్షించుకోవాలని పసర సీఐ రవీందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పసర గ్రామంలో అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవ కార్యక్రమాన్ని తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు గొంది కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కిరణ్ జెండా ఆవిష్కరించగా సీఐ రవీందర్, ఎస్సై కమలాకర్ హాజరై మాట్లాడారు. ఆదివాసీలంతా ఐక్యంగా ఉండి తమ హక్కులను కాపాడుకోవాలని సీఐ రవీందర్ సూచించారు. అనంతరం తుడుం దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి చింతా క్రిష్ణ ఆదివాసీ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి సాయిబాబు మాట్లాడారు. కార్యక్రమంలో పస్రా పంచాయతీ కార్యదర్శి, ఇన్చార్జి ఎంపీ ఓ పూనెం శరత్‌బాబు, తుడుందెబ్బ మండల కార్యదర్శి చింత వెంకటేష్ పాల్గొన్నారు.

మూడోరోజు కొనసాగిన న్యాయవాదులు నిరసన

నవతెలంగాణ-ములుగు

జనగామ కోర్టులో పని చేస్తున్న న్యాయవాదులపై దాడి చేసిన సీఐ,ఎస్ఐ, ఏఎస్సైలను సస్పెండ్ చేయాలని న్యాయవాదులు చేపట్టిన నిరసన శుక్రవారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బార్ సోసియేషన్ అధ్యక్షు, ప్రధాన కార్యదర్శి మసరగాని వినయ్ కుమార్, కన్నోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ తరుచుగా న్యాయవాదులపై దౌర్జన్యం చేసిన పోలీసులపై కేసు నమోదు చేయాలని, సీఐ, ఎస్సై, ఏఎస్సైలను సస్పెండ్ చేసి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధం కావాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు

రాబోవు గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో



మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓ లు, గ్రామ పంచాయితిల సెక్రటరీలు, ఈ-పంచాయతీ ఆపరేటర్లకు గ్రామపంచాయతీ ఎన్నికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ఓటరు జాబితాను రూపొందించడం పట్ల ఎన్నికలు నిర్వహించే అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.గత పార్లమెంటు ఎన్నికల్లో రూపొందించిన ఓటరు జాబితా ఆధారంగా గ్రామపంచాయతీ ఓటర్ లిస్టు తయారు చేయడం జరుగుతుందని, ఎన్నికల సంఘం అధికారిక వెబ్ సైట్ టి-పోల్‌లో గ్రామ పంచాయతీ ఓటర్ జాబితా నుండి వార్డుల వారిగా మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఎన్నికలు విధులు నిర్వహించనున్న ప్రతి ఒక్కరు ఎలెక్షన్ పనులను నిబద్ధతతో, ప్రణాళికబద్ధంగా చేసేందుకు పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని, ఎట్టి పరిస్థితులలో పొరపాట్లు జరగకుండా టి - పోల్ ఓటర్ లిస్ట్ మెర్జింగ్ జాగ్రత్తగా చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ, జిల్లా పంచాయతీ అధికారి సంపత్ రావు, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓ లు, గ్రామ పంచాయతీల కార్యదర్శిలు ఈ - పంచాయతీ ఆపరేటర్‌లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
శనివారం ఆగస్టు 10, 2024 www.navatelangana.com

నేటి బీసీల సత్యాగ్రహ దీక్షకు తరలిరావాలి

మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హైదరాబాద్ లోని ఇందిరపార్క్ వద్ద శనివారం(నేడు) నిర్వహించనున్న బీసీల సత్యాగ్రహ దీక్షకు బీసీలు పెద్ద ఎత్తున తరలిరావాలని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ కోరారు. జాతీయ ఓబీసీ ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో హనుమకొండ లో బీసీ నాయకుల ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా దాస్యం వినయ్ భాస్కర్ హాజరయ్యారు, ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ బీసీల కుల జన గణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం కలిసి పోరాడదామని పిలుపునిచ్చారు. దానిలో భాగంగా నేడు(ఆగస్టు10) శనివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే బీసీల సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలుపుతూ, బీసీ సంఘాల నాయకులు, వివిధ బీసీ కుల సంఘ నాయకులు, బీసీలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ హక్కుల కోసం పోరాడాలని కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, బీసీ నాయకులు పులి రజినీకాంత్, తాడిశెట్టి క్రాంతికుమార్, బుద్దె వెంకన్న, తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, శరత్ చంద్ర, గొల్లపెల్లి వీరస్వామి, గండ్రకోట రాకేష్‌యాదవ్, పబ్బోజు శ్రీకాంతాచారి, కొక్కిస్ సతీష్, రాకేష్, నరేందర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ముప్పారాన్ని మరో వేములవాడగా ప్రసిద్ధి గావించాలి

శ్రీముఖ్యనాథస్వామి ఆలయ ట్రస్ట్ చైర్మన్ శివసాని ప్రవీణ్ రవీంద్ర

నవతెలంగాణ-ధర్మసాగర్



ముప్పారం గ్రామంలోని శ్రీముఖ్యనాథస్వామి దేవాలయాన్ని మరో వేములవాడగా ప్రసిద్ధి గావించాలని ఆలయ ట్రస్ట్ చైర్మన్ ప్రవీణ్ రవీంద్ర అభిలాషించారు. శుక్రవారం ఆలయ పున: ప్రాణ ప్రతిష్ట తరువాత బయన్న బోడు మీద స్వయంభూగా వెలసిన ముప్పారం, శ్రీ బద్ది పోచమ్మ అమ్మ వారి దేవాలయం నిర్మాణం కోసం గ్రామ ప్రజలు అందరు కలిసి శ్రీ ముఖ్యనాథస్వామి దేవస్థానం ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం భూమి పూజ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఆలయానికి కొంకాల వెంకటసత్తెమ్మ-మోహన్‌రెడ్డి దంపతుల జ్ఞాపకార్థం వారి రెండవ కుమారుడు ఎన్నారై కొంకాల శ్రీధర్ రెడ్డి నిర్మాణం చేపట్టారని వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఆలయ నిర్మాణం పూర్తి కాగానే వెంటనే బద్దిపోచమ్మ తల్లి ప్రాణ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా ముప్పారం గ్రామం మరో వేములవాడగా అభివృద్ధి చెందడానికి వివిధ హోదాల్లో ఉన్న ముఖ్య నాయకులు, శివ భక్తులు, మండల ప్రజలు, గ్రామ ప్రజలు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఆలయ అభివృద్ధే ధ్యేయంగా అందరూ ముందుకు వచ్చి తమ వంతు సహాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గడ్డం రాజయ్య, కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీలు పెద్ది శ్రీనివాస్, మేకల విజయ్ కుమార్, ఆలయ పూజారి సాయి కృష్ణ, కర్ర బుచ్చి రెడ్డి, కొంకాల యాదవరెడ్డి, దారపు రాములు, కోరుకొప్పుల అనిల్, మారవేని యాదగిరి, కొన్నె రవీందర్ రెడ్డి, పేరం యాదగిరి, సులుగూరి కృష్ణంరాజు, చెల్లోజు నాగభూషణం, యాటల సారయ్య, గోనెల రాజు, వజ్ర రాజబాబు, గూళ్ళ కొమురయ్య, గొల్లెన కిరణ్, నరెడ్ల రాజేష్, ఏతిరాజుల వెంకటయ్య, వెంకటమల్లు, రాజ మౌళి, గడ్డం రాజయ్య, గై మొగిలి, మర్రిపెల్లి రమేశ్, గడ్డం కొమురయ్య, అలుగు సంపత్, మారవేని సునీత, గూళ్ల అనసూర్య, పేరం రాజమ్మ మోటం రమేశ్, మోటం రాజమ్మ, పంబాల మల్లయ్య, దారపు చంద్రయ్య, వల్లేపు సారయ్య, కందుకూరి రాజు, సులుగూరి సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనం

వెంటనే నూతన భవనం నిర్మించాలి

ఏఐడీఎస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-సుబేదారి

శిథిలావస్థకు చేరుకున్న హనుమ కొండ జిల్లా ఎంజీఎం సర్కి ల్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనం స్థానంలో వెంటనే నూతన భవనం నిర్మిం చాలని ఆల్ ఇండియా డెమో క్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో హన్మకొండ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేసి, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. శిథిలావస్థకు చేరుకున్న బిల్డి ంగ్ వల్ల ఎప్పుడు కూలుతుందోనని విద్యార్థులు ఆందోళనలు చెం దుతున్నారు. ఏఐడీఎస్ ఆర్గనైజేషన్ విద్యార్థి సంఘ అఖిల భారత నాయకులు డాక్టర్ ఆర్ గంగాధర్, రాష్ట్ర కార్యదర్శి ఎ.సత్యనారాయణలు మాట్లాడుతూ భవన నిర్మాణం కోసం కావలసిన రూ.25 కోట్లను తక్షణమే ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐడీఎస్ ఆర్గనైజేషన్ రాష్ట్ర సభ్యులు సురేష్, వెంకటేష్ కళాశాల విద్యార్థులు అయాన్, ఆదిత్య, ఎబెనెజర్, దినేష్, వసంత తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం మెరుగుదలతోనే ఉన్నత లక్ష్యం

ఏఐసీటీఈ ఎస్‌సీఆర్ మేనేజర్ డాక్టర్ ఇంజ నాగ భీమా లింగేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

సాంకేతిక పరిజ్ఞానం మెరుగుదలతోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని ఏఐసీటీఈ ఎస్‌సీఆర్ మేనేజర్ ఇంజనాగ భీమాలింగేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసు రోడ్డు కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్‌లో ఏఐసీటీఈ ఇండోవేషన్ సెంటర్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ మీటప్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ (సీ-ఐ2 ఆర్‌ఈ), ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ), కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, వరంగల్ ఇన్నోవేషన్ సెల్, విద్యా మంత్రిత్వ శాఖ సహకారంతో భారత ప్రభుత్వం " ఏఐసీటీఈ ఇండోవేషన్ సెంటర్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ మీట్‌అప్" సంయుక్తంగా ప్రిన్సిపల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఏఐసీటీఈ-ఎస్‌సీఆర్ మేనేజర్-ఐపీ అండ్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ డాక్టర్ ఇంజ నాగ భీమా లింగేశ్వర్ రెడ్డి, గౌరవ అతిథి హైదరాబాద్ ఫౌండర్ ల్యాబ్ సీఈఓ శకుంతల కాసరగడ్డ మరియు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. సాంకేతిక విద్యాసంస్థలు విద్యార్థి లోకం ప్రయోజనం కోసం పనిచేయాలన్నారు. ప్రస్తుత సాంకేతిక రంగంలో ఫలితాల ఆధారిత నైపుణ్యంతో కూడిన విద్యను అందించాలన్నారు. కిట్స్ వరంగల్ వంటి విజయవంతమైన సంస్థలు యువకులలో ఆలోచనల వెలుపల ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో ముందున్నాయన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు స్మార్ట్ ఆటోమేషన్, హెల్త్ టెక్, అగ్రికల్చర్ ఫుడ్ టెక్, రూరల్ డెవలప్‌మెంట్, స్మార్ట్ ఎడ్యుకేషన్, క్లీన్ అండ్ గ్రీన్ టెక్నాలజీపై దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుత సమాజ ప్రయోజనాల కోసం వాస్తవ ప్రపంచ సమస్యల కోసం ట్రెండ్ సెట్టింగ్ టెక్నాలజీలపై అధ్యాపకులు తప్పనిసరిగా శిక్షణ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సీ-ఐ2 ఆర్‌ఈ హెడ్ ప్రొఫెసర్ కె. రాజ నరేందర్‌రెడ్డి, ఎమ్‌ఈ హెడ్ డాక్టర్ పీ.శ్రీకాంత్, సీఎస్ఎమ్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎస్.నర్సింహారెడ్డి, ఎంఎస్ఎంఈ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.దేవరాజు, ఏఐసిటిఇ ఐడియల్ ల్యాబ్ కో-కార్డినేటర్ డాక్టర్ వి.రాజురెడ్డి, డాక్టర్ విజయ్‌కుమార్, పీఆర్ఓ డాక్టర్ డి.ప్రభాకరాచారి, స్టూడెంట్ అలయన్స్ ఫర్ ఇన్నోవేషన్ లీడర్‌షిప్ ప్రెసిడెంట్ రిధిమ, విద్యార్థి ప్రతినిధులు అభినయ్ నాయక్, విష్ణువరధ్, మోక్షిత్, దక్షిణ భారత ప్రాంతంలోని వివిధ సంస్థల నుండి 50 మందికి పైగా అధ్యాపకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం: ఎమ్మెల్యే జీఎస్ఆర్

నవతెలంగాణ- శాయంపేట



ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరంలా మారిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన సింధుజ అనారోగ్యంతో బాధపడుతుండగా చికిత్సకు డబ్బులు లేకపోవడంతో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు సింధుజ తల్లిదండ్రులు విన్నవించుకున్నారు. ఈనేపథ్యంలో శుక్రవారం భూపాలపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో సింధుజ తండ్రి సుధాకర్ కు రూ.1.50 లక్షల విలువ ఎల్‌వోసీ పత్రాన్ని ఎమ్మెల్యే అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజల కష్టాలలో పాలుపంచుకుంటామన్నారు. ప్రత్యేక చొరవ చూపి ఎల్‌ఓసి మంజూరు చేసిన ఎమ్మెల్యే జీఎస్ఆర్‌కు బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు స్థల పరిశీలన..



నిధులు మంజూరు చేసి ప్రభుత్వ స్థలాన్ని చదును చేయండి...
పంచాయతీరాజ్ అధికారులకు ఆదేశాలు జారీ
పరకాల ఎమ్మెల్యే రేవూరి

నవతెలంగాణ-నడికూడ:

మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి శుక్రవారం ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం నడికూడను నూతనం మండలంగా ఏర్పాటు చేసింది తప్ప ఎలాంటి ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయలేదని, గత ఎమ్మెల్యే నడికూడపై సవతీ తల్లి ప్రేమ చూపించాడని త్వరలోనే నడికుడ మండల కేంద్రంలో నూతన ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా పోలీస్ స్టేషన్, ఎంపీడీవో కార్యాలయం, మండల వైద్య కేంద్రం ఏర్పాటుకు ఇతర ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు సంబంధిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ప్రభుత్వ స్థలంలో ఉన్న రాళ్లను, చెట్లను తొలగించి చదును చేయాలని, పంచాయతీరాజ్ అధికారులు నిధులు మంజూరు చేసి త్వరగా చదును చేసేలా చర్యలు చేపట్టాలని వారికి ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా నూతన మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని నడికూడ మండలాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళ్తామన్నారు. అలాగే మండలంలోని నార్లాపూర్ గ్రామంలో చెక్‌డ్యామ్‌ను, ముంపు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం చర్లపల్లి గ్రామంలోని పల్లె దావఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలోని ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలని వైద్యులకు సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారి శంకరయ్య, ఆర్డీఓ నారాయణ, తహసిల్దార్ నాగరాజు, పంచాయతి రాజ్ డిఈ చంద్రునాయక్, పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల పునరుద్ధరణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఆలయాల పునరుద్ధరణపై ప్రభుత్వ ప్రత్యేక దృష్టి సారిస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్‌నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధి మునిపల్లె గ్రామంలో శివాలయం పునర్నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పునర్నిర్మాణ మ్యాప్‌ను పరిశీలించి ఆలయ నిర్మాణ విధానాన్ని, అంచనా వ్యయాన్ని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం పోచమ్మ గుడిలో అమ్మవారికి కొబ్బరికాయ కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వెంట స్థానిక కార్పొరేటర్ గుగులోతు దివ్యారాణి రాజునాయక్, పీఏసీఎస్ చైర్మెన్ బిల్లా ఉదయ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పొరెడ్డి మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, కాంగ్రెస్ నాయకులు రవీందర్, ఎరుకొండ శ్రీను, ధార సారయ్య, గొర్రె కిరణ్, మండల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల, గ్రామ, స్థాయి నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, గ్రామస్తులు తదితరులున్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి



వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
56వ డివిజన్‌లో స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమం

నవతెలంగాణ-నయీంనగర్

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ పరిధిలోని గోపాలపూర్ వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ వద్ద శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛధనం- పచ్ఛధనం కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఈఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మొక్కలను నాటించాడు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. డివిజన్‌లో పారిశుధ్యం పట్ల చిత్తశుద్ధితో ఉండి పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలన్నారు. డివిజన్ల లో తాగు నీరు సరఫరా కోసం ట్యాంకులను ఏర్పాటు చేయడం క్లోరినేషన్ చేపట్టడం జరిగిందని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, దోమల నివారణ పట్ల కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి , స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, మున్సిపల్ అధికారులు, కార్మికులు, విద్యార్థి విద్యార్థినీలు, స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



మొక్కలను నాటి పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై వుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు శుక్రవారం వారం వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయములో ఆర్మడ్ రిజర్వ్ విభాగం పోలీసుల ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయి పోలీస్ పరేడ్ మైదానం పరిసరాల్లో తొలి మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామాలలో పరిశుభ్రత, పచ్ఛదనం పెంపొందించేందుకు ఐదు రోజుల పాటు స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులతో పాటు ప్రజలు భాగస్వాములు కావాలని ప్రతి ఒక్కరు తాము నివాసం వుంటున్నా ప్రాంతంతో పాటు తాము పని చేసే పనిచేసే ప్రదేశాల్లో కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం ముమ్మరంగా మొక్కలను నాటలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు సంజీవ్, సురేష్ కుమార్, ఏసీపీలు అనంతయ్య, విజయ్ కుమార్,ఆర్. ఐ లు స్పర్జన్ రాజ్, శ్రీనివాస్, శ్రీధర్, చంద్రశేఖర్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు శోభన్ తో పాటు ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాటలతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం



రుణమాఫీ పై హెల్ప్ లైన్ లో
ఒకేరోజు 50వేల ఫిర్యాదులు
హామీలు అమలు అయ్యేలా చూస్తాం
మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ- శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాటలతోనే కాలయాపన చేస్తుందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. మండలంలోని మైలారం గ్రామంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం పని చేసి చూపడంలో చిత్తశుద్ధి కనిపించడం లేదని, రైతు రుణమాఫీలో తేటతెల్లమైందన్నారు.రూ. లక్ష, 1,50,000 రుణమాఫీ వచ్చిన సంఖ్య తక్కువగా ఉండడంలో రైతులు ఆందోళన చెందుతున్నారని, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో హెల్ప్ నెంబర్ ఏర్పాటు చేస్తే ఒకేరోజు 50వేల ఫిర్యాదులు వచ్చాయని, దీనిని బట్టి ప్రభుత్వ పనితనం ఏమిటో తెలుస్తుందన్నారు. ప్రజలందరూ ప్రభుత్వ పనితీరును నిశితంగా గమనిస్తున్నారని, సమయం, సందర్భం వచ్చినప్పుడు ప్రజలే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు సంసిద్ధంగా ఉన్నారన్నారు. ప్రభుత్వం కొత్తగా అధికారంలోకి వచ్చిందని మౌనంగా ఉన్నామని, ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజలు, రైతుల పక్షాన నిలబడి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి, ప్రభుత్వం మెడలు వంచి ఇచ్చిన హామీలు అమలు అయ్యేలా చూస్తామని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రామ్‌శెట్టి లతా లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, మాజీ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు అరికిళ్ళ ప్రసాద్, మసికె సదయ్య, నాయకులు చల్లా శ్రీనివాసరెడ్డి, కుతాటి రమేష్‌లు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌ను అరికట్టాలి: ఎస్సై

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ర్యాగింగ్ భూతాన్ని అరి కట్టాలని ఎస్సై గోదరి రాజ్‌కు మార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాం ఘిక గురుకుల సంక్షేమ పాఠశాలలో విద్యార్థులతో ఆయన మాట్లాడారు. విద్యార్థులందరూ సోదరభావంతో కలిసి మెలిసి ఉండాలని, ర్యాగింగ్ భూతాన్ని అరికట్టాలని హి తవు పలికారు. అలాగే సైబ ర్ క్రైమ్ నేరాల గురించి విద్యార్థులకు తెలియ చెప్పారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ విఠల్, సిబ్బంది బక్కయ్య, సోమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పశ్చిమబెంగాల్ సీపీఐ(ఎం) మాజీ ముఖ్యమంత్రి మరణం తీరని లోటు

కేవీపీఎస్ ఘన నివాళి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



పశ్చిమబెంగల్ సీపీఐ(ఎం) మాజీ ముఖ్యమంత్రి బుద్ధ బుద్దేవ్ భట్టాచార్య మరణం తీరని లోటని, కేవీపీ ఎస్ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద సంపత్ అన్నారు. ఈ సందర్భంగా వారు గత కొంతకాలంగా సుదీర్ఘంగా అనారోగ్యానికి గురై గురువారం పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి సీపీఐ(ఎం) బుద్ధదేవ్ భట్టాచార్య చనిపోవడం మధ్య తరగతి పేద ప్రజలకి తీరని లోటన్నారు. యువతులు యువకులు విద్యార్థులు బుద్ధదేవ్ భట్టాచార్య ఆశయ సాధనం కోసం ముందుకు నడిచినప్పుడు మాత్రమే తనకు ఘనమైన నివాళు లర్పించిన వాళ్ళమవుతామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు మంద మల్లేశం, లేనిన్, ఫోటో వీడియో గ్రాఫర్ చిలుక జంపన్న, రేణిగుంట్ల రాజేందర్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలు విడుదల చేయాలి

టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కాజీపేట మండలంలోని వివిధ పాఠశాలల్లో కడిపికొండ, మడికొండ, తరాలపల్లి కుమ్మరిగూడెం, భట్టుపల్లి పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా తరాల పల్లి హైస్కూల్లో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవీందర్ రాజు మాట్లాడుతూ ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న డీఏలు వెంటనే విడుదల చేయాలని ఈమధ్యకాలంలో జరిగిన బదిలీలు పదోన్నతుల్లో జరిగిన పొరపాట్లను సరిదిద్దాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పూర్వ జిల్లా అధ్యక్షులు ఎం. సదాశివరెడ్డి, జిల్లా కార్యదర్శి సీహెచ్. లింగారావు, కాజీపేట మండల ప్రధాన కార్యదర్శి జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సదానందంలు పాల్గొన్నారు.

మొక్కలను పెంచుదాం.. కాలుష్యాన్ని నివారిద్దాం..

31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు

నవతెలంగాణ-సుబేదారి



స్వచ్ఛదనం- పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డివిజన్ పరిధిలోని కేఆర్ టౌన్‌షిప్‌లో వన మహోత్సవం కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు మొక్కలు నాటి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం- పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటడం చాలా సంతోషంగా ఉందన్నారు. మొక్కలను పెంచుదాం.. కాలుష్యాన్ని నివారిద్దాం.. ప్రతి ఒక్కరూ తమ తమ ఇండ్లలో కాలనీలలో మొక్కను నాటి వాటిని కాపాడుకునే విధంగా పతి ఒక్కరు భాగ్యస్వాములు కావాలన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ ఆఫీసర్ డీఈ రాజ్ కుమార్, వార్డు ఆఫీసర్ లోకనాథం టౌన్‌షిప్‌పెద్దలు సంతోష్‌రావు, శ్రీనివాస్, రవీందర్, మున్సిపల్ జవాన్, సిబ్బంది ఆర్పీలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్ఛదనంపై విద్యార్థులకు పోటీలు

విజేతలకు బహుమతుల ప్రధానం

నవతెలంగాణ-వేలేరు:



స్వచ్ఛ దనం-పచ్ఛదనం ఐదురోజుల కార్యక్రమంలో భాగంగా మండ లంలోని జడ్పీహెచ్ఎస్, వేలేరు లో హెచ్ఎం జి.రా జన్న , ఎర్రబెల్లిలో హెచ్ఎం చంద్ర మౌళి తో పాటు వివిధ పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ రకాలైన కార్యక్రమాలపై పోటీలు శుక్రవారం నిర్వహిం చారు. జడ్పీహెచ్ఎస్ వేలేరులో విజేతలకు తహసీల్దార్ కోమి, ఎంపిడిఓ లక్ష్మిప్రసన్న, ఆర్ఐ రవీందర్, గ్రామ కార్యదర్శులు, రవి, ఎర్ర బెల్లిలో క్రాంతికుమార్ లు బహుమతులను అందజేసారు. ఈకార్య క్రమాలలో ఆయా గ్రామ పంచాయితీ సిబ్బంది, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్, ఆశా వర్కర్‌లు, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు. విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడుపరాదు.. ఎస్సై

డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-వేలేరు:

మండలంలోని పీచర క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీల్లో భాగంగా ఎస్సై ఎ.సురేష్, సిబ్బందితో వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేయగా ఇద్దరు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడినట్లు ఎస్సై తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తున్న దేశాయితండాకు చెందిన భూక్యబచ్చి (53) , నారాయణగిరి గ్రామానికి చెందిన భాష పోయిన బచ్చయ్య (50) ఇద్దరు వేర్వేరు వాహనాలపై మద్యం సేవించి వాహనాలను నడుపుతున్న కారణంగా కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలో పౌరులు ఎవరు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తనిఖీల్లో ఎస్సై సురేష్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

భూపాలపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ గండ్ర హరీష్ రెడ్డి

నవతెలంగాణ - భూపాలపల్లి టౌన్



జయశంకర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వంద పడకల హాస్పటల్‌లో జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నదాన కార్యక్రమానికి ఆయన హాజరై నిరుపేదల కు భోజనం వడ్డించారు. అనంతరం మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా ప్రతి రోజు రెండు వందల మందికి పైగా ఉచిత భోజనం అందిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్‌ను అభినందించారు. వారి సేవలను ప్రభుత్వం గుర్తించి సహాయ సహకారాలు అందించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. తనవంతు సహాయం అందిస్తానని తెలిపారు.

తెలంగాణ పారా (దివ్యాంగుల) స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కె కుమారస్వామి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి మండలంలోని గుర్రంపేట గ్రామానికి చెందిన కొయ్యడ కుమారస్వామి నియమిస్తూ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సింగారపు బాబు, ప్రధాన కార్యదర్శి గడిపెల్లి ప్రశాంతలు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో కుమారస్వామికి నియమాక పత్రాన్ని అందజేశారు. జిల్లాలోని దివ్యాంగులకు కుమారస్వామి చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీ బాధ్యతలు అప్పగించినట్టు సింగారం బాబు తెలిపారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొయ్యడ కుమారస్వామి మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు బాబు, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ లతో పాటు క్రమశిక్షణ కమిటీ సభ్యులు సంజీవయ్య, మహేష్, నరేష్ యాదవ్, రఘులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో దివ్యాంగుల అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తానని తెలిపారు.

అంగనవాడీ కేంద్రంలో అన్నప్రాసన



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని అంబటిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు పురస్కరించుకొని అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం భజన నాయక్, పీఎస్ హెచ్ఎం మొండయ్య, అంగన్‌వాడీ టీచర్ డి విజయ, ఉపాధ్యాయులు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

108 వాహనంలో..'ప్రసవం'

నవతెలంగాణ-గణపురం

గణపురం 108 అంబులెన్స్‌లో శుక్రవారం పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణి పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. భూపాలపల్లి హాస్పిటల్ నుండి జీఎంహెచ్ మిషన్ హాస్పిటల్‌కి తీసుకు వెళ్తుండగా మార్గమధ్యలో ఊరుగొండ ప్రాంతంలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ లోనే ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నార్మల్ డెలివరీ చేశారు. రెండున్నర కేజీలు బరువు బేబి ఉన్నట్లు టెక్నీషియన్ తెలిపారు. తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారని, వారిని జీఎంహెచ్ మిషన్ హాస్పిటల్‌లో అడ్మిట్ చేసినట్లు మెడికల్ టెక్నీషియన్ బాలరాజు, పైలట్ విజయ్ తెలిపారు.

బాల్య వివాహాలు చేస్తే చర్యలు : తహసీల్దార్

నవతెలంగాణ-మల్హర్‌రావు

బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ రవికుమార్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని రుద్రారం గ్రామంలో బాల్య వివాహం జరుగుతుందని జిల్లా బాలల పరిరక్షణ అధికారి వెంకటస్వామి ఇచ్చిన సమాచారం మేరకు తాసిల్దార్ తన సిబ్బందితో కలిసి అడ్డుకున్నారు. బాల్య వివాహం చేయడం చట్ట రీత్యా నేరమని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం చేయాలని సూచించారు. బాలికను బాలల సంక్షేమ సమితి ముందు ప్రవేశ పెట్టి వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని అన్నారు. బాల్య వివాహాలు చేస్తే భవిష్యత్ లో ఎదురయ్యే పరిణామాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు బాలికను చదివించడానికి అంగీకరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి బాలల పరిరక్షణ అధికారి వెంకటస్వామి, ఐసీడీఎస్ సూపర్వైజర్ వీణ, డీసీపీయూ కౌన్సిలర్ శైలజ, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి సాయి చరణ్, పోలీసులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మహదేవపూర్



మండల కేంద్రంలో శుక్రవారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కట్కం అశోక్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జెండా ఎగురవేసి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, ఉపాధ్యక్షులు కోట సమ్మయ్య, మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజ్,మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి లేళ్ల ముక్తేశ్వర్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నయీమొద్దీన్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు రంజిత్ రెడ్డి, సీనియర్ నాయకులు వరప్రసాద్, రామ్మోహన్, రవిచందర్, శాంతికుమార్, స్వామి,వెంకన్న,గట్టన్న, మోహన్, యూత్ కాంగ్రెస్ నాయకులు హరీష్, మొహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.



మల్హర్‌రావు : జాతీయ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా మండల కేంద్రమైన తాడిచెర్లలో మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం క్రాంతి ఆధ్వర్యంలో శుక్రవారం యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. డివిజన్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మండల రాహుల్,భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి సవెందర్,జక్కుల వెంకటస్వామి, అడ్వాల మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు మేనం శ్రీనివాస్, ఇందారపు ప్రభాకర్, కుర్రి నరేష్, ఇమ్మిడిశెట్టి సాయి,రాజునాయక్ పాల్గొన్నారు.

సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే జయరాంరెడ్డి

నవతెలంగాణ - భూపాలపల్లి టౌన్



సంస్కృతీ,సాంప్రదాయాలను కాపాడుకోవాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జయరాంరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని అంతర్జాతీయ ఆదివాసీ గిరిజన దినోత్సవం సంద ర్భంగా సమావేశం స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ పాఠశా లలో సమావేశం ప్రధానోపాధ్యాయుడు ఈసంపల్లి రాజా రత్నం అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జయరాంరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఏజెన్సీలుగా నోటిఫై అయిన ఏరియాలలో భూములపై సివిల్ కోర్టులకు ఎటువంటి అధికారాలు ఉండవని అన్నారు. అనంతరం వ్యాసరచన, ఉపన్యాసం, పాటలు, డ్యాన్స్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యా ర్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరి సురేష్ కుమార్ , ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, అడ్వకేట్ రత్నం కిరణ్, ఉపాధ్యాయులు శ్రీలత, సమ్మయ్య , రవీందర్, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతుల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం..

- పార్కింగ్ ఏరియాను ప్రభుత్వ భూముల్లోకి మార్చుతాం
- జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణపై రైతులతో సమావేశం

నవతెలంగాణ-భూపాలపల్లి



గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణపై రైతులు ఎలాంటి అపోహలు చెందొద్దని, రైతుల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణరావుతో కలిసి సమీకృత కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణపై టేకుమట్ల, చిట్యాల, మొగుళ్ళపల్లి మండలాల రైతులతో సమావేశం నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతుల పట్ల సానుకూలంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోతున్న రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని ఇదివరకే ఆదేశించారని తెలిపారు. రైతుల అభీష్టం మేరకే భూసేకరణ చేయడం జరుగుతుందని అన్నారు. రైతుల సలహాలు, సూచనలు తెలుసుకోవడానికే ఈ సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ... గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ద్వారా 3మండలాల పరిధి 13 గ్రామాల రైతులు భూములను కోల్పోతున్నారని అన్నారు. 350 ఎకరాలు 35 కిలోమీటర్ల దూరంలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే వస్తుందని రోడ్డు నిర్మాణం కోసం 45 మీటర్ల వెడల్పు మాత్రమే సేకరిస్తున్నామని అన్నారు. కానీ కొన్ని చోట్ల పార్కింగ్ తదితర అవసరాల కోసం170 నుండి 250 మీటర్ల వెడల్పులో కొందరు రైతులు భూములు కోల్పోతున్నారని తెలిపారు. నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి ప్రభుత్వ భూములు ఎక్కువ ఉన్న చోటుకు వాటిని మార్చి తక్కువ మొత్తంలో భూములు సేకరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, నేషనల్ హైవే అధికారులు, మూడు మండలాల రైతులు,తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిరంతరం జరగాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ఆదర్శంగా నిలవాలి
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి







స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిరంతరం జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం లో భాగంగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 18, 19 వార్డుల ప్రధాన కూడలిలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమన్ని అధికారులు, ప్రజల సహకారంతో జిల్లాలో విజయవంతంగా అమలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ఐదు రోజులే కాకుండా నిరంతరం జరగాలని సూచించారు. ప్రజలు ఇండ్ల పరిసరాలు, గ్రామాలు, మున్సిపాలిటీలో ప్రతి ఇంటిలో మొక్కలు నాటి సంరక్షిస్తే పచ్చదనం ఏర్పడి మంచి వాతావరణం నెలకొంటుందని సూచించారు.ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ ప్రతి ఇంటిలో మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పారిశుధ్య పనులు నిర్వహించాలన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, వార్డు కౌన్సిలర్ కురిమిళ్ళ రజిత శ్రీనివాస్, మున్సిపల్ ఏఈ మానస, ఆర్ఐ భాస్కర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నవీన్, పాల్గొన్నారు.

విస్తృతంగా 'స్వచ్ఛదనం- పచ్చదనం'

మల్హర్‌రావు : స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నేపథ్యంలో శుక్రవారం మండలంలో పెద్దతూండ్ల,అడ్వాలపల్లి తోపాటు ఆయా గ్రామాల్లో ఎంపీడీఓ శ్యామ్ సుందర్, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో విస్తృతంగా చేపట్టారు .గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు, డ్రైనేజీల్లో చెత్తచెదారం తొలగించి సీజనల్ వ్యాధులు రాకుండా బ్లీచింగ్ పౌడర్ పారిశుధ్య సిబ్బందితో చల్లించారు. ఫాగింగ్ చేపించారు. ఎంపీఓ విక్రమ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు సతీష్, సునీత, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అటవీశాఖ పాఠశాల ఆధ్వర్యంలో ర్యాలీ

మహదేవపూర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో అటవీశాఖ పాఠశాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి రేంజ్ కార్యాలయంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవికుమార్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ మొక్కలు నాటి సంరక్షించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కోరారు. పాఠశాల హెచ్ఎం సరిత, ఉపాధ్యాయులు మడత మధు రమేష్, ప్రభాకర్, సూరారం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అరుణ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కాళేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలో..

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 5వ రోజు శుక్రవారం మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలో ప్లాస్టిక్ రహిత గ్రామం చేయుటకు ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం వినూత్న ప్రదర్శన చేప ట్టారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్లాస్టిక్ వాడొద్దని అవగాహన కల్పించారు. మాజీ ప్రజా ప్రతినిధులు బండెల సత్తమ్మ, సారయ్య అశోక్, నాగరాజు, మమత నాయకులు



కామెడీ శ్రీనివాస్ రెడ్డి గంధసిరి మధు, మెడికల్ ఆఫీసర్ సుస్మిత, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, హై స్కూల్ ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు విజయశ్రీ,శ్రీధర్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

డ్రైడే-ఫ్రైడే కార్యక్రమంను అధికారి సందర్శన

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రోగ్రాం అధికారిని డాక్టర్ ఉమాదేవి కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను, మహాదేవపూర్ టస్సార్ కాలనీలో చేపట్టిన డ్రై డే ఫ్రైడే కార్యక్రమంను శుక్రవారం ఆకస్మికంగా సందర్శిం చారు. వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు ప్రబలకుండా అన్ని గ్రామాలలో డ్రైడే నిర్వహించి, పరిసరాల పరిశుభ్రత పాటిం చాలని సూచించారు. డాక్టర్ సుస్మిత, డాక్టర్ హరిణి, డాక్టర్ రమ్య, పిహెచ్ ఎన్ నీరజ, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, స్టాఫ్ నర్స్ కీర్తి, స్వరూప ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, ఏఎన్ఎం హేమలత, వెంకటమ్మ రాజమని, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.



కాటారంలో గంజాయి ముఠా అరెస్ట్

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం


కాటారం మండల కేంద్రంలో గంజాయిని విక్రయిస్తున్న ఏడుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి సుమారు రూ.36 వేల విలువచేసే 1.8 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసుల వివరాలను ఇన్‌చార్జి సీఐ రామచంద్రరావు, కాటారం ఎస్ఐ అభినవ్ వెల్లడించారు. మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు వద్ద గంజాయి అమ్ముతున్నారనిన్న సమాచారం మేరకు అక్కడ చేరుకున్న పోలీసులు అనుమానాస్పదంగా అక్కడ ఉన్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించారు. వారి నుంచి 1.8 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో కాటారం గ్రామానికి చెందిన దుర్గం నందకిషోర్, కడారి కార్తీక్, మరుపాక రిశ్వంత్, మేరిజాల రోహిత్, బయ్యారం గ్రామానికి చెందిన జగజంపుల విష్ణు, కొత్తపల్లి గ్రామానికి చెందిన పెద్ది నిఖిల్ రాజ్, ఎర్రగుంటపల్లె గ్రామానికి చెందిన జక్కు రాజేష్ అనే వ్యక్తులకు దుర్గం నందకిషోర్ తన వెంట తెచ్చిన నిషేధిత గంజాయి ఇస్తుండగా కాటారం పోలీసులు వారిని చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ గంజాయిని భూపాలపల్లి చెందిన లౌడ్య సిద్దు అనే వ్యక్తి దగ్గర నుండి రూ.36వేలు ఇచ్చి 1.8 కిలోల గంజాయి తీసుకున్నట్లు నిందితుడు దుర్గం నందకిషోర్ వెల్లడించాడు. ఈ సందర్భంగా సీఐ,ఎస్ఐ మాట్లాడారు. యువత గంజాయి విక్రయాలు, రవాణా లాంటిది పాల్పడితే పీడీ ఆక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. యువత గొడవల జోలికి వెళ్లి అనవసరంగా కేసులపాలై జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా వ్యవహరిస్తే కేసులతోపాటు రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ వెంకటేశం, లక్ష్మీరాజ్, హరికుమార్, జంపన్న, సాంబశివరావు, లవన్, నరేష్, హెూంగార్డ్ తిరుపతి పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం



నవతెలంగాణ- మహదేవపూర్

ఆదివాసీ సంఘం నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథులుగా జిల్లా గిరిజన సంక్షేమ అధికారి దేశిరామ్, ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసి సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఆదివాసులను సామాజికంగా ఆర్థికంగా విద్య ఉద్యోగ పరంగా సంక్షేమ పరంగా అభివృద్ధి చేయాలని కోరారు. ఆదివాసులు ఉన్న ప్రాంతంలో ఆదివాసులకే సర్వహక్కులు, సహజ వనరుల మీద ఉండే విధంగా ప్రపంచంలోని అన్ని దేశాలు విధిగా ఆచరించాలని కోరారు. నేటికీ ఆదివాసుల మీద అత్యంత అమానుషమైన దాడులు దౌర్జన్యాలు చేస్తూ వారి మనుగడనే ప్రశ్నార్థకం చేసే దుస్థితి నెలకొందన్నారు. పాలక ప్రభుత్వాలు ఆదివాసి వ్యతిరేక విధానాలు ఫలితంగా ఆదివాసీలు మూడు దశాబ్దాలుగా దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని అన్నారు. అభివృద్ధి పేరుతో వారిపట్ల నిరంకుశంగా వ్యవహరించడం ప్రభుత్వాలకు తగదని మండిపడ్డారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అరకొరా నిధులతో నడుస్తున్న మాడ కార్యాలయాన్ని ఎత్తివేయడం సరికాదన్నారు. జిల్లాలో ఆదివాసులకు ఐటిడిఏ ఏర్పాటు చేయాలని, డిటీడీవో ఆఫీస్ ఏర్పాటు చేయాలని అన్నారు. 60 శాతం వున్న నాన్ షెడ్యూలు గ్రామాలను గుర్తించి ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాలో కలపాలని కోరారు. సాగులో ఉన్న ఆదివాసి రైతులకు పోడుపట్టాలి ఇవ్వాలని, తదితర సమస్యలు డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసి తుడుం దెబ్బ నాయకపోడు ఎమ్మార్పీఎస్ యాదవ సంఘం వివిధ సంఘ నాయకులు పాల్గొన్నారు



మల్హర్‌రావు : అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని నాచారం, కొయ్యూర్ గ్రామాల్లో నాయకపోడు సేవా సంఘం నాయకులు ఆదివాసీ దినోత్సవాన్ని జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచవ్యాప్తంగా ఆదివాసీ దినోత్సవం నిర్వహించాలని నాడు ఐక్య రాజ్య సమితి ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకపోడు సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గొట్టం భూమయ్య,ప్రధాన కార్యదర్శి గుంటి రమేష్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం లచ్చయ్య,డివిజన్ ఉపాధ్యక్షుడు గుంటి నాగరాజు,మండల అధ్యక్షుడు గుంటి బాపు,ఉపాధ్యక్షుడు ముంజం శంకర్,బిస్కుల అశోక్,కోట శ్యామ్ సుందర్, ఉరపెద్ది భాస్కర్,రామస్వామి,తోట రాధాకృష్ణ,మాదరం తరుణ్,అరవండి కిష్టయ్య,జంగ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ సభ్యులంతా సమన్వయంతో ముందుకు సాగాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- భూపాలపల్లి మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం

నవతెలంగాణ-గణపురం



నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్, సభ్యులందరూ రైతుల సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం గణపురం మండల కేంద్రం శివారు కొత్తపల్లి గ్రామంలోని గణపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో భూపాలపల్లి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహెూత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకులు పూల బొకే ఇచ్చి, శాలువాలు కప్పి, ఘన స్వాగతం పలికారు. ముందుగా మార్కెట్ ప్రాంగణంలో స్థానిక ఎంపీడీవో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వనమహెూత్సవంలో పాల్గొని మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలన కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రమాణస్వీకారం చేసిన మార్కెట్ కమిటీ సభ్యులంతా రైతులకు మేలు చేకూరే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు కలిసికట్టుగా పనిచేసే మార్కెట్ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఎవరైనా లీడర్లు పేదల నుండి ఒక్క రూపాయి లంచం తీసుకున్నా సహించేది లేదని, అటువంటి వారు ఎంతటి వారైనా శిక్ష అనుభవించక తప్పదని అన్నారు. త్వరలోనే గణపురం మండలం గాంధీనగర్ గుట్టల్లో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ భవన నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి గణపురం మండల ముఖ్య నాయకులతోపాటు నియోజకవర్గం నుండి పలు మండలాలు, గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.



యువత సమస్యల పరిష్కారానికి పోరాటం

- డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో యువత సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటం చేస్తామని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 7 నుండి 13 వరకు గంజాయి, డ్రగ్స్ నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడుదాం అనే నినాదంతో చేపట్టిన పాదయాత్రకు శుక్రవారం కోట రమేష్ హాజరై చెల్పూర్ నుండి నుండి భూపాలపల్లి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కోట రమేష్ మాట్లాడుతూ.. గంజాయి నిర్మూలనకు యువకులలో ప్రజల్లో చైతన్యం ఐక్యత తీసుకు వచ్చేందుకు పాదయాత్ర చేస్తున్నామని అన్నారు. డ్రగ్స్ మారుమూల గ్రామాలకు, పట్ట ణాలకు వ్యాప్తి చెందడం అత్యంత ఆందోళన కరమన్నారు. గంజాయి, డ్రగ్స్ కట్టడికి అందరూ కృషి చేయాలన్నారు. జిల్లాలో సింగరేణి బొగ్గు ఆధారిత కోల్ శుద్ధి కర్మాగారం, సిమెంట్ కర్మాగారం, శాంతినగర్‌లో ఇనుము కర్మాగారం ఏర్పాటుకు ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. జిల్లా కేంద్రంలో గ్రంథాలయాలు, క్రీడా ప్రాంగణాల్లో క్రీడా పరికరాలను సమకూర్చాలని కోరారు. టీజీపీఎస్సీలో పరీక్షలు రాసి ఎంపికై డాక్యుమెంటరీ వెరిఫికేషన్ పూర్తయిన అభ్యర్థులకు అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పారామెడికల్ విద్యార్థులకు ఈ జిల్లాలోనే ట్రైనింగ్ ఇవ్వాలని కోరారు. పాదయాత్ర రథసారధి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్మకూరు శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు భూక్య నవీన్, యాత్ర బందం సభ్యులు గడ్డం కవిత, బంధు సుజాత, పనికిరా రజిత, దేవేందర్, జ్ఞానేశ్వరి, ఎర్ర సుజాత, స్వాతి, అఫ్సర్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్మారు శ్రీధర్ నాయకులు బొడ్డు కిషోర్, పట్టణ పేదల సంఘం జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య, ఎస్‌పీఆర్‌డీ జిల్లా కార్యదర్శి శేఖర్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు మంగాల లక్ష్మి, సంఘం ప్రీతి, తదితరులు పాల్గొన్నారు.

వయానాడు వరద బాధితులకు సహకరించిన జిల్లా ప్రజలకు సీపీఐ(ఎం) జనగామ జిల్లా కమిటీ ధన్యవాదాలు

సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ



కేరళ వయానాడు వరద బాధితులకు విరాళాల రూపంలో సహకరించిన జిల్లా ప్రజలకు సీపీఐ(ఎం) జనగామ జిల్లా కమిటీ ధన్యవాదాలు తెలుపుతున్నట్టు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు. జిల్లాలోని ప్రజలు అందజేసిన విరాళాలను రాష్ట్ర కమిటీకి అందజేసిన సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో కనుక రెడ్డి మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలోని వయనాడు లో అకస్మాత్తుగా వచ్చిన వరదల కారణంగా కొండ చరియలు విరిగి పడటంతో300 మంది మరణించడమే కాకుండా ప్రజలు అన్ని కోల్పోయి. నిరాశ్రయులుగా ఉన్నారన్నారు. వారికి బాసటగా నిలవాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ జిల్లాలో వరద బాధితుల సహాయ నిధి సేకరించాలని పిలుపునివ్వగా జిల్లాలో రెండు రోజులపాటు జనగామ పట్టణం స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, జఫర్‌గడ్, లింగాల ఘనపూర్, బచ్చన్నపేట, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ప్రజల వద్ద సేకరించిన రూ.51143 తెలంగాణ రాష్ట్ర కమిటీ అకౌంట్ కు పంపించడం జరిగిదన్నారు. తెలంగాణలో సేకరించిన మొత్తం డబ్బులు కేరళ రాష్ట్ర ప్రభుత్వాలు అందించడం జరుగుతుందన్నారు. పాలకుర్తిలో జరిగిన నిధుల సేకరణలో ప్రెస్ క్లబ్ మిత్రు లు సహకరించారన్నారు.వారికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ధన్యవాదాలు. తెలియజేస్తుందన్నారు. సర్వం కోల్పోయిన వయనాడు వరద బాధితులకు మానవతా దక్పథంతో జిల్లాలో సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు పార్టీ శ్రేణులకు సీపీఐ(ఎంక్మి జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలియజేసింది. అలాగే జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సేకరించిన నిధుల కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, రాపర్తి సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్, బెల్లంకొండ వెంకటేష్, పుత్కనూరి, ఉపేందర్ మునిగిల రమేష్, కోడెపాక యాకయ్య, ఎండి.షబానా, మండల బాధ్యులు మాచర్ల సారయ్య.. దేవదానం మండల పట్టణ నాయకులు, విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి బాల్నె వెంకటమల్లయ్య



నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా కేంద్రంలో ఆగస్టు 2న బైక్ ర్యాలీ బొల్ల గాని పుల్లయ్య 36వ జయంతి నాడు ఆరంభమై సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి ఆగస్టు 18 వరకు గీతన్నల చైతన్య యాత్ర అమరుల యాదిలో జనగామ జిల్లా జనగాం మండలం పెంబర్తి గ్రామంలో మండల కార్యదర్శి మార్క ఉపేందర్ అధ్యక్షతన జరిగిన. సమావేశానికి ముఖ్య అతిథిగా కేజీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య హాజరై అమరులు అంబాల మల్లయ్య ఫోటోకు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండల సభలు, సమావేశాలు జరిపి అమరవీరుల త్యాగాలను నేటి సమాజానికి తెలుపుతామని, కల్లుగీత వృత్తిలో ఉపాధి ప్రత్యామ్నాయ మార్గాలు ప్రచారం చేస్తూ వేలాది మందికి సామాజిక చైతన్యం కల్పిస్తామన్నారు. అమరులు అంబాల మల్లయ్య 1975 ముందు నుండి కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పాటల రూపంలో కళా రూపంలో ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన నాయకుడు అంబాలమల్లయ్య స్ఫూర్తి తో వారి ఆశయాలతో ముందుకు పోతామన్నారు. అనంతరం పెంబర్తి నుండి బైకు ర్యాలీగా జనగామ జిల్లా కేంద్రంలోని ఓంసాయి ఫంక్షన్ హాల్లో మండల మహా సభ నిర్వహించారు. ఈసభలో బాల్నే వెంకటమల్లయ్య మాట్లాడారు.. రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తి మీదనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని వారి సంక్షేమం కోసం ఐదు వేల కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కమిటీ సభ్యులు , వడ్లకొండ వెంకటేష్, బసవగాని మహేందర్, మార్క ఉపేందర్, అంబాల శ్రీనివాస్, బుషిగంపల సమ్మయ్య టీసీఎస్ అధ్యక్షులు బైరు బాలరాజు,మాజీ ఎంపీటీసీ మూల రవి, మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు, అంబాల శంకరయ్య, అంబాల సంపత్, తాళ్లపల్లి అంజయ్య, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీకాంత్ గౌడ్, అంబాల రఘునాథ్, అంబాల సత్యనారాయణ, వేణు, అశోకు, బుచ్చి రాములు, బుడిగే యాదగిరి, బుడిగే వెంకటేష్, బైరు రాములు, బైరు ,రఘునందన్ గోపగాని, మల్లయ్య గోపగాని పోచయ్య, మద్దెల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ- జనగామ కలెక్టరేట్

యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాతా, శిశు ఆరోగ్య దావఖానాలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిపిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచంలో అత్యధిక సభ్యత్వాలు కలిగిన ఏకైక సంఘం యూత్ కాంగ్రెస్ అని, పార్టీకి సైనికులు లాగా పనిచేసేది యూత్ కాంగ్రెస్ కార్యకర్తలేనని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావడానికి రాష్ట్రం మొత్తంలో ఉన్న యూత్ కాంగ్రెస్ టీం విశేషమైన కృషి చేసిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నర్సింగరావు, పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, మండలాధ్యక్షులు నర్సిరెడ్డి, నర్మెట మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, బడికే కృష్ణస్వామి, మాసాపేట రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ మెరుగు బాలరాజుగౌడ్, పాము కుంట్ల మధుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట:

యువజన కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బచ్చన్నపేట పట్టణంలో శుక్రవారం ఘన ంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ బచ్చన్నపేట పట్టణాధ్యక్షుడు పోచంపల్లి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కాంగ్రెస్ , యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యువజన కాంగ్రెస్ జెండాను ఎగరేశారు అనంతరం అనంతరం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మాట్లాడారు. ఈకార్యక్రమంలో పడమటి కేశాపూర్ మాజీ సర్పంచ్ గిద్దల రమేష్, బాలకిషన్‌గౌడ్, మండల మాజీ అధ్యక్షుడు వంచ వెంకటరెడ్డి, జిల్లా సందీప్, జిల్లా రాజయ్య, మహాత్మ చారి, చెరుకూరి శ్రీనివాస్, ఎండీ.గౌస్, దాచేపల్లి రాజయ్య, గని గౌడ్, గంగరబోయిన మహేందర్, కంతం కరుణాకర్, కర్రె నరేష్, కురాకుల రవి, సుభాష్, అఖిల్ మాల, అభి , పట్టణ మహిళా అధ్యక్షురాలు నీల కృష్ణవేణి, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో చురుకుగా స్వచ్ఛదనం- పచ్చదనం..

నవతెలంగాణ-బచ్చన్నపేట



గ్రామాల్లో చురుకుగా స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం సందర్భంగా మండల అభివద్ధి అధికారి మల్లికార్జున్, స్పెషల్ ఆఫీసర్ వినోద్ కుమార్‌లు మొక్కలు నాటి వన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో అందరూ పాల్గొని దిగ్విజయంగా చేయాలన్నారు. అలాగే మండలంలోని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ప్రతి ఇంటింటికి వెళ్లి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరిస్తూ వారి ఇంటి ఆవరణలోని చెత్తను తొలగించి వారికి సూచనలు చేస్తున్నారు. ఇలా అయితేనే ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని అలాగే తోటి కుటుంబాలకు మీరు ఆదర్శంగా నిలుస్తారని తెలుపుతున్నారు. శుక్రవారం మండలంలోని తాలింపుర్ గ్రామంలో విస్తృతంగా స్వచ్ఛదనం కార్యక్రమం కొనసాగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన పాల బిల్లులు..



సర్కారు నిర్లక్ష్యంపై ఆగ్రహం
విజయ డెయిరీ పాల బిల్లులు చెల్లించాలని డిమాండ్
3 మండలాల్లో 74సొసైటీలు
15రోజులు దాటితే ఆందోళన తీవ్రతరం

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

'ఐదు విడతల పాల బిల్లులు ఇంకా ఇయ్యలె.. బిల్లులు రాకపోతే బర్లకు దాణా, గడ్డి ఎలా తీసుకురావాలి?.. బర్లు కొన్నప్పుడు తీసుకున్న బాకీలు, వాటి కిస్తీలు ఎలా చెల్లించాలి' అంటూ పాడి రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వం, విజయ డెయిరీ అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతూ పాలు పోసే రైతులు రోడ్డెక్కారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘనపూర్, చిల్పూర్, జాఫర్‌ఘడ్ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు 74ఉన్నాయి. ఒక్కో సొసైటీ లో 50నుంచి 200వరకు సభ్యులు ఉంటారు. పాడినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న రైతులు బిల్లులు సకాలంలో అంక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. ఎన్ని రకాలుగా ఇబ్బందులు ఉన్నా ఉదయాన్నే లేచి కష్టించి పాలు పితికి విజయడైరీకి పోస్తున్నామని అన్నారు. సంబంధిత అధికారులకు పలు మార్లు విన్నవించామని, తరచూ ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్నామని అయినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన చెందుతున్నారు. తమకు 5 విడుతల బిల్లులు సుమారు రూ.40 లక్షలు రాలేదని, సకాలంలో బిల్లులు చెల్లించకపోతే పశువులకు దాణా, గడ్డి ఎలా తీసుకురావాలని, కష్టించి పనిచేసే పాడి రైతుకు జీవనం ఎలా అని జనగామ జిల్లా చిల్పూర్ మండలం క్రిష్టాజీ గూడెం గ్రామం పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడు సాదం రమేష్ నిలదీస్తున్నారు. ప్రత్యేకంగా శాఖకు మంత్రిని కేటాయించి, ఛైర్మన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఇలాగే రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే 15రోజుల తరువాత పాడి రైతులంతా ఏకమై ఉద్యమిస్తామని హెచ్చరిస్తున్నారు.

పాల బిల్లే ఆధారం
చల్లా సంపత్ రెడ్డి, తాటికొండ పాడిరైతు



ప్రతీ 15రోజులకోసారి ఇచ్చే పాల బిల్లు కుటుంబ పోషణకు ఆధారం. వ్యవసాయంతోపాటు పాడిని నమ్ముకుని జీవనం సాగిస్తునన్నాం. వ్యవసా యానికి పెట్టుబడులు, విద్యార్థుల చదువులకు, ఇంటి సరుకులకు ఇలా పాల విక్రయం ద్వారా వచ్చిన డబ్బులే ఆధారం. 15 రోజులకు చెల్లించే పాల బిల్లు ఐదు విడుతలు (45 రోజులుగా) పెండింగ్‌లో ఉండిపోయాయి. ఈనెల 30వ తేదీ దాటితే మరో విడుత పెండింగ్ అవుతుంది. ఇన్ని రోజులుగా డబ్బులు ఇవ్వకుండా ఉంటే తమ బతుకులెట్లా సాగాలి.

సకాలంలో పాల బిల్లులు ఇవ్వాలి
నునావత్ లాలు, ఫతేపూర్ పాడి రైతు



జీతం లాగానే పాడి రైతులకు పాలబిల్లులు.. ఇవ్వాలి. నెల మాదిరిగానే పాడి రైతులకు కూడా ప్రతి 15 రోజులకోసారి ఇచ్చే పాల బిల్లులు సకాలంలో ఇవ్వాలని ఎన్నిసార్లు కోరినా విజయ డెయిరీ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బిల్లులు చెల్లించాలని వేడుకుంటున్నాం.

నియోజక వర్గ అభివృద్ధే లక్ష్యంగా పాలన..



రెసిడెన్షియల్ క్యాంపస్ నిర్మాణం మంజూరీ
త్వరలో గ్రామాల పర్యటన షెడ్యూల్ విడుదల
ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

నియోజకవర్గంలో అవినీతి రహిత పాలన అందించడమే ధ్యేయమని, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో శుక్రవారం సమన్వయ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ నియోజక వర్గ అభివృద్ధికి వివిధ శాఖలకు సంబంధించిన విజ్ఞప్తులను సీఎం రేవంత్ రెడ్డికి అందజేసినట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 15లోపు ఉత్తర్వులు వస్తాయని అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి, రెవెన్యూ డివిజనల్ సముదాయంకు త్వరలోనే అనుమతులు వస్తాయని అన్నారు. నియోజక వర్గం నుండి ఆర్ఎస్ ఘనపూర్ నుండి నవాబుపేట రిజర్వాయర్ కు వెళ్లే ప్రధాన కాలువ పూడికతీత లైనింగ్ పనులు త్వరలోనే మంజూరు కాబోతుందని పేర్కొన్నారు. జాఫర్ ఘడ్ పెద్ద చెరువును ఆన్లైన్ రిజర్వాయర్ చేసుకోబోతున్నామని, అశ్వరావుపల్లి రిజర్వాయర్ కుడి కాలువతో రఘునాథపల్లి, లింగాలఘణపురం మండలంతో పాటు జీడికల్ వరకు సాగునీరు అందించే అవకాశం ఉన్నా, ఆ కాలువ పనులను కాంట్రాక్టర్ కు బిల్లులు అందక ఆగిపోయాయని, మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. ఈ మూడు ఇరిగేషన్ పనులతో పాటు రూ. 104 కోట్లతో వేలేరు, చిల్పూరు మండలాల్లో ఉన్న ఎత్తైన గ్రామాలకు సాగునీరు అందించాలని, ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసుకున్నామని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయన్నారు. తద్వారా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు గోదావరి జలాల ద్వారా సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు. ఆర్అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల్లో రూ .100 కోట్ల చొప్పున ప్రధానమైన రోడ్ల విస్తరణ పనులు చేపట్టబోతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరి ఇవ్వబోతుందని అన్నారు. త్వరలో అధికారులతో కలిసి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో పర్యటించి ప్రజాసమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల నేపథ్యంలో అసెంబ్లీ, జిల్లా, మండల అధ్యక్షునికి నామినేషన్ ప్రక్రియ జరుగుతుందని అన్నారు. యువజన కాంగ్రెస్ ఎన్నికలకు ఒక మాట మీద ఉండి, మండల సమన్వయ కమిటీ ద్వారా ఏవ్యక్తిని యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రతిపాదిస్తే ఆ వ్యక్తికే నామద్దతు ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తించేలా చర్యలు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అందించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో రైతు రుణమాఫీలో పలు కారణాలతో చెల్లింపులు జరుగని స్టేషన్ గస్ పూర్ నియోజకవర్గ స్థాయి రైతులతో శాసనసభ్యులు కడియం శ్రీహరి బ్యాంక్ అధికారులు జిల్లా అధికారులతో కలెక్టర్ అధ్యక్షతన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు రుణమాఫీ విషయం పై మల్కాపూర్ లో 3 వేల మందికి పైగా రైతుల సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. అదే విధంగా లింగాల ఘనపూర్ మండలంలోని ఎనిమిది గ్రామాల రైతులు కలెక్టర్ కార్యాలయం నకు చేరుకొని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కెనరా, యూనియన్ బ్యాంక్ లలో ఏర్పడిన సమస్యలను కలెక్టర్ దృష్టికి తేగా సంబంధిత బ్యాంక్ అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆధార్ నెంబర్ తో, సొసైటీల వద్ద తీసుకున్న రుణాలతో ఏర్పడిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ మూడో విడత రుణమాఫీ లోపే సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములు అంగుళం కూడా ఆక్రమణకు గురి కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చెరువులోని శిఖం భూములకు కూడా బౌండరీలు ఏర్పాటు చేయాలన్నారు. త్వరలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గహాలు నిర్మించ తలపెట్టినందున అధికారులు అందుకు అనువైన స్థలాలను గుర్తించాలని అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ భవనాలకు స్థలాలను కేటాయింపు చేయాలన్నారు. స్టేషన్ఘన్పూర్ మండల కేంద్రంలో పార్కు మోడల్ మార్కెట్ నిర్మాణాలకు స్థలం కేటాయించాలన్నారు. కోర్టు కేసులలో ఉన్న భూముల సమస్యలను కూడా పరిష్కరించవలసిన అవసరం ఉందన్నారు. ఈ నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేశ్ కుమార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు కొమరయ్య, వెంకన్న జిల్లా అధికారులు, బ్యాంక్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

అమెరికాలో సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా, పెట్టుబడులే లక్ష్యంగా అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు శుక్రవారం అమెరికాలోని కాలిఫోర్నియాలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు అమెరికాలోని పెట్టుబడిదారుల సహకారం తీసుకుంటామని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిన్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని త్వరిత గతిన పూర్తి చేసేందుకు పెట్టుబడిదారులు, దాతల సహకారం కోసం ప్రత్యేక చొరవ చూపుతామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రెడ్డిలు స్వాగతించడం పట్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

డీపీవో స్వరూపరాణి ని కలిసిన పంచాయతీ కార్యదర్శులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

జనగామ జిల్లా డీపీవో స్వరూపరాణి ని మర్యాదగాపూర్వకంగా శుక్రవారం పంచాయతీ కార్యదర్శిలు కలిసారు. కొత్తగా జనగామ జిల్లాలో డిపిఓగా వచ్చిన సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు బండ మధు , పూల్లారి సంతోష్ , గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి కవిత తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎంపీడీవో జలేంధర్‌రెడ్డి

నవతెలంగాణ- లింగాలగణపురం



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఓ జలేంధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్వచ్ఛదనం- పచ్చదనం సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వర్షకాలంలో ఆరో గ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని పరిస రాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశు భ్రత పాటించాలని తెలంగాణ సాంస్కృతిక సారధి జనగామ జిల్లా సారధి కళా కా రులు తమ ఆట పాటలతో గ్రామ ప్రజలను చైతన్య పరిచారు. ఈకార్య క్రమంలో సారధి కళాజాత మొత్తం టీం సభ్యుల సంఖ్య 14మంది పాల్గొ న్నారు. ఈకార్యక్రమంలో టీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టగళ్ళ సంజీవ, టీం సభ్యులు భానోత్ గణేష్ , జనగామ శంకర్, పన్నీరు శ్రీనివాస్ , కారుపోతుల సోమయ్య, కేమిడి కనుకరాజు, పిన్నింటి రత్నం , చంద్రశేఖర్, సంజీవ నాయక్ , రంజాన్ బి. స్వప్న మమత తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్ఛదనం విజయవంతం

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్



పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపు లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని ఇంచార్జీ ఎంపీడీఓ మధుసూధన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో వనమహోత్సవ సందర్భంగా మొక్కల్ని నాటారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే అందరూ ఆరోగ్యంగా ఉంటా రని అన్నారు. ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈఓ సత్యనారాయణ, ఏపీఎం ప్రేమయ్య, ఏఎన్ఎంలు, ఆశా, అంగన్ వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాగుల పంచమి పర్వదిన వేడుకలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



నాగులపంచమి డివిజన్ కేంద్రంలో అత్యంత ఘనంగా శుక్రవారం జరిగాయి. నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు పెద్ద సంఖ్యలో నాగదేవత పుట్టలను దర్శించుకున్నారు. పవిత్ర శ్రావణ మాసంలో శుక్రవారం వచ్చిన నాగపంచమిని పురస్కరించుకొని మహిళలు ఉదయమే నూతన వస్త్రాలు ధరించి వివిధ దేవాలయాలు గ్రామాల్లో ఉన్న పుట్ట ల వద్దకు చేరుకొని నాగ దేవతలకు ఆవుపాలు పోసి, పళ్ళు, ఫలహారాలు, పువ్వులు, సమర్పించారు. మహిళలతో పాటు పురుషులు సైతం నాగదేవతల కు పాలు పోసి పూజలు నిర్వహించారు. సుఖశాంతులు ప్రసాదించాలని నాగదేవతలను వేడుకున్నారు.

భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి..

నవతెలంగాణ-బచ్చన్నపేట



శ్రావణ శుద్ధ పంచమిని పురస్కరించుకుని మహిళలు నాగుల పంచమినిమండం లంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆల యాలలో శివునికి అభిషేకాలు నిర్వహి ంచిన అనంతరం పుట్టల్లో నాగమయ్యకు పాలు, పండ్లు, పూలు, తీపివంటకాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పిల్లా పాపలను చల్లగా చూసి పాడిపంటలను అందజేయాలని ఈసంధర్భంగా కోరుకున్నారు. ఈ పూజల్లో సుందెల కవిత, సందెల అమల, భాస్కరుని సుమలత,ఆలయ పూజారి ఆనంద్ గణపురం తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. గొడుగుల పంపిణీ

నవతెలంగాణ-పాలకుర్తి

సమాజంలో పేదలతో పాటు విద్యార్థిని విద్యార్థులకు అండగా ఉంటూ సేవ చేయడమే లక్ష్యంగా వీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా గొడుగుల పంపిణీ కార్యక్రమం అభినందనీయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని వావిలాల ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు వీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొలుగురి యాకయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, విద్యాశాఖ నోడల్ అధికారి పోతుగంటి నరసయ్యతో కలిసి ఆయన గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగడం అభినందనీయమన్నారు. సేవా కార్యక్రమాలతో వీఆర్ ఫౌండేషన్ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. వర్షాకాలంలో విద్యార్థిని, విద్యార్థులకు గొడుగులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, వావిలాల మాజీ ఎంపీటీసీ ముత్తినేని కరుణాకర్, గాదెపాక భాస్కర్, పాలకుర్తి మాజీ ఉపసర్పంచ్ మారం శ్రీనివాస్, వావిలాల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కోలా వేణు, మొగుళ్ళ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న కలప లారీ పట్టివేత

నవతెలంగాణ-బచ్చన్నపేట



ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న కలపలారీని పట్టుకున్నట్లు ఎస్సై సతీష్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పెట్రోలింగ్‌లో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎటువంటి అనుమతులు లేకుండా లారీని పట్టుకొని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. లారీ యొక్క వివరాలు సేకరించాల్సిందని ఆయన తెలిపారు.

భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి.

నవతెలంగాణ-నర్మెట్ట

శ్రావణ శుద్ధ పంచమిని పురస్కరించుకుని మహిళలు నాగుల పంచమిని మండంలంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాలలో శివునికి అభిషేకాలు నిర్వహించిన అనంతరం పుట్టల్లో నాగమయ్యకు పాలు, పండ్లు, పూలు, తీపివంటకాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పిల్లా పాపలను చల్లగా చూసి పాడిపంటలను అందజేయాలని ఈసంధర్భంగా కోరుకున్నారు. పూజల్లో రంగరాజు సునిత, గంగం లత, గుర్రాల పద్మ, తీగుల్ల అండాళు, పిన్నోజు కావ్య, ఎలగొండ సునిత, మల్లమ్మ, బండి కవిత, పులి సౌమ్య, ఎనగందుల రమ, రమ్య పాల్గొన్నారు.



సంక్షిప్త వార్తలు...

పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ తీర్మానాలు

మున్సిపల్ చైర్మెన్ రామచంద్రయ్య, కమిషనర్ శాంతికుమార్

మున్సిపాలిటీ సాధారణ సమావేశం

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీ సాధారణ సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్మెన్ మంగళపల్లి రామచంద్రయ్య అధ్యక్షతన శుక్రవారం స్థానిక కార్యాలయంలో నిర్వహించారు. వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కమిషనర్ పి శాంతి కుమార్ ఆధ్వర్యంలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 15 అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. గత సమావేశంలోని అంశములను చదివి సభ్యులకు వినిపించామని, ఒకటి నుండి 16 వార్డుల వరకు 25 వేల రూపాయల చొప్పున గ్రావెల్ పోయుటకు ఏకగ్రీవంగా తీర్మానించినట్టు చెప్పారు. బోనాల పండుగకు ముత్యాలమ్మ రోడ్డుకు లైటింగ్, సౌండ్ సిస్టం ఏర్పాటు, పారిశుద్ధ్య వాహనాలకు జీపీఎస్ సిస్టం, వినాయక చవితి నిమజ్జనంనకు అయ్యే ఖర్చులను తీర్మానించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్లు భూసాని రాము, తునమ్ రోజా, సంగీత రవి, పేర్ల యమునా జంప, సునీత జై సింగ్, నర్కుటీ గజానంద్, చకి లేలా అలివేలు, దొంగరి రేవతి శంకర్, కర్నే నాగజ్యోతి నాగరాజు, గుగులోత్ శంకర్, కొలుపుల శంకర్, బిజ్జాల అనిల్ మాధవి, కో-ఆప్షన్ గుండాల ఏకాంత నరసయ్య, కుర్ర కవిత శ్రీనివాస్, మహమ్మద్ జలీల్, జలగం శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

'నిలువ నీటిలో ఆయిల్ బాల్స్'

నవతెలంగాణ-మహబూబాబాద్

కాలనీల మధ్యలో నిల్వ ఉన్న నీటిలో దోమలు, ఈగలు ప్రబలి అంటువ్యాధులు రాకుండా ఆయిల్ బాల్స్ వేస్తున్నట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ మారినేని వెంకన్న తెలిపారు. శుక్రవారం మహబూబాబాద్ పురపాలక సంఘం 24వవార్డులో స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వార్డు పరిధి యాదవ్‌నగర్, ఇందిరానగర్ , లెనిన్ నగర్ కాలనీలో సీజనల్ వ్యాధులు రాకుండా నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆయిల్ బాల్స్ వేసి బ్లీచింగ్ చేసినట్లు తెలిపారు. కాలనీలో ఇంటింటికి తిరుగుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కాలనీవాసులకు సూచించారు. ఈ కార్యక్రమం లో వార్డు ఆఫీసర్ ఎం నాగేశ్వరావు, మార్నేని కిరణ్ కుమార్, వార్డు పరిధి అంగన్‌వాడీ టీచర్స్ స్నేహ, బిందు, మహమూద బేగం, ఆర్ పి సాబీర ఆశాలు కళ, విజయ, మున్సిపల్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు

ముత్యాలమ్మ ఆలయంలో చేతి పంపు ఏర్పాటు

పనులను కమిషనర్ స్వామి, వైస్ చైర్మెన్ బుచ్చిరెడ్డి పరిశీలన

నవతెలంగాణ -మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ముత్యాలమ్మ ఆలయంలో శుక్రవారం చేతి పంపును ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర కుమారి, వైస్ చైర్మెన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కుమారస్వామి ఆలయంలో నిరుపయోగంగా ఉండి మరమ్మతుకు నోచుకోని చేతిపంపును వినియోగం లోకి తీసుకు వచ్చేందుకు చ ర్యలు తీసుకున్నారు. ప్రజలకు తాగునీటి ఏర్పాటు చేశారు. ఈనెల 11న జరగనున్న ముత్యాలమ్మ పండుగ వేడుకలకు కమిషనర్ తాగునీళ్ల లోటు లేకుండా ఏర్పాటుతో పాటు ఆలయంలో పారిశుధ్య పనులను ముమ్మరం చేశారు.

పచ్చదనం పరిశుభ్రత అందరి బాధ్యత

మరిపెడ ఎంపీడీఓ పి విజయ

నవతెలంగాణ -మరిపెడ

పచ్చదనం పరిశుభ్రత అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ ఇంట్లో మొక్కలు పెంచుకోవాలని మరిపెడ ఎంపీడీఓ పి విజయ అన్నారు. శుక్రవారం మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి ఎంపీడీవో పి విజయ లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యాలను జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ చెట్లను నాటి స్వచ్ఛమైన గాలిని ఆస్వాదించాలని ఆమె కోరారు.

ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి చేయూత

మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి గ్రామ అభివద్ధికి ఆర్థిక చేయూతను ఇచ్చారు. శుక్రవారం గ్రామంలో జరిగిన కార్యక్రమంకు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, ఎంపీడీవో పి విజయ సమక్షంలో రూ.20వేలు శానిటేషన్, ఫాగింగ్ నిమిత్తం గ్రామపంచాయతీకి అందజేసినట్టు పంచాయతీ కార్యదర్శి బి లక్ష్మి తెలిపారు. దాతలు, గ్రామ అభివద్ధికి సహకరించేవారు ముందుకొచ్చి గ్రామ అభివృద్ధికి తోడ్పాటందించాలని కోరారు. పాఠశాల హెచ్ఎం శారద, టీచర్ రుబీనా, అంగన్వాడి టీచర్లు, కామిడ్ల లక్ష్మీకాంత, అలవాల సత్యవతి, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, కారోబార్ అలవాల యాదగిరి, గ్రామ పంచాయతీకి చెందిన మల్టీపర్పస్ వర్కర్లు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

గ్రామాలు పచ్చదనంగా ఉండాలి !

మండల ప్రత్యేక అధికారి కే కష్ణమూర్తి

నవతెలంగాణ -మరిపెడ

మరిపెడ మండల పరిధిలోని గ్రామాలు క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలని మండల ప్రత్యేక అధికారి కే కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం మండలంలోని దారావత్ తండా, గాలివారిగూడెం, లూనావాతు తండా, ఉల్లపల్లి, ఎడ్జెర్ల, గుర్రపుతండా, తదితర గ్రామాలలో స్పెషలాఫీసర్ కష్ణమూర్తి, ఎంపీడీవో పి విజయ, మండల విస్తరణ అధికారి ధరావత్ సోమ్లా నాయక్ , విస్తతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లకు, పంచాయతీ కార్యదర్శులకు ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలు తప్పని సరిగా నిర్వహించాలని సూచించారు. అవెన్యూ ప్లాంటేషన్లకు నీరు పోయించాలని మొక్కలను కాపాడుకోవాలని తెలిపారు. ఇందులో గుర్తింపు కలిగిన వాటిని ఫొటోల ద్వారా గ్రామంలో ఎగ్జిబిషన్ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ ఉషారాణి,పంచాయతీ కార్యదర్శులు సరిత, దివ్య, మధుకర్, లక్ష్మీ ప్రియదర్శిని, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

అటవీశాఖ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ

నవతెలంగాణ-గూడూరు

గూడూరు అటవీశాఖ అధికారి బి సురేష్ ఆధ్వర్యంలో మచ్చర్ల బీట్ పరిధిలోని సమ్మక్క సారలమ్మ వనదేవతల వద్ద ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమం శుక్రవారం తొలగించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. సమ్మక్క సారలమ్మ గద్దెల పరిసర ప్రాంతాలలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్తాచెదారాన్ని తొలగించారు. సేకరించిన ప్లాస్టిక్‌ను మచ్చర్ల గ్రామపంచాయతీకి అప్పగించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని తీగలలేని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో వైద్య అధికారి రాంబాబు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. వివిధ ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్న 58మంది రక్త నమూనాలు సేకరించారు. రాపిడ్ ఫీవర్ సర్వే ప్రతి వార్డ్‌కు నిర్వహించారు. ప్రజలకు వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఎంపీహెచ్‌ఎస్ లు రమేష్ , షాను బేగం, ఏఎన్ఎం శోభ, వసంత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు

ఉపాధ్యాయులకు వీడుకోలు సన్మానం.

నవతెలంగాణ-గూడూరు

మండలం లోని సీతానగరం, కొమ్ములవంచ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేసి సాధారణ బదిలీల్లో భాగంగా వేరే పాఠశాలలకు వెళ్లిన బానోత్ బాలాజీ, బిజ్జ సంపత్‌కు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మర్త శ్రీనివాస్, పులి దేవేందర్, జన్ను రాజమౌళి, తీగల శ్రీనివాస్ శుక్రవారం సన్మానం చేసారు. అనంతరం బదిలీ అయిన ఉపాధ్యాయులు పాఠశాల పూర్వ చైర్మెన్‌లు సురేష్, అశోక్,సేవ్యాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీతానగరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్, జాటో దేముల తండా ప్రధానోపాధ్యాయులు జన్ను రాజమౌళి, కోమలవంచ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మర్త శ్రీనివాస్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,అంగన్వాడీ సిబ్బంది, ఏఎన్ఎం లతో పాటు ఉపాధ్యాయులు తీగల శ్రీనివాస్, విజయలక్ష్మి, వీరన్న రమ్య, శ్రీలత, రజిత, పద్మ, సురేష్, అశోక్, సెవ్యా, నరేష్,పాఠశాల సిబ్బంది తాటి రాకేష్, పగడిపాల శ్రీకాంత్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆదర్శ వివాహం

నవతెలంగాణ-బయ్యారం



సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక వేజెళ్ళ సైదులు రావు భవనంలో బి నవీన్, బి పరిణీతల ఆదర్శ వివాహం జరిపించారు. పార్టీ మండల కార్యదర్శి నంబూరి మధు అధ్యక్షతన జరిగిన ఆదర్శ వివా హానికి జిల్లా నాయకులు మండా రాజన్న ఆచార్యులుగా వ్యవహరించి వివాహం జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కులమ తాలకు అతీతంగా, సాంప్రదాయాలకు భిన్నంగా సముచిత ఆలోచనతో ఆదర్శ వివాహం చేసుకోవడం అభినంద నీయమన్నారు. కులం పునాదులను బద్దలు కొట్టి అంతరాలు లేని సమానత్వ సాధన కై అంబేద్కర్, పూలే, సుందరయ్య లాంటి మహనీయులు కలలు కన్న సమాజం కోసం కృషి చేయాలన్నారు. ఆదర్శ దంపతులుగా మారిన ఇరువురు అన్ని విషయాలలో సమాజం ఏలెత్తి చూపకుండా సమన్వయం చేసుకుని జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు అంగిరేకుల నాగేశ్వరరావు, మోహన్, యాకూబ్, వధూవరులు, బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

మహర్ధశకు నోచుకోని రహదారులు !

ఇరుకు రోడ్లు... గుంతల రోడ్లతో ప్రయాణీకుల ఇక్కట్లు

దంతాలపల్లిలో పలువురి దుర్మరణం







నవతెలంగాణ- మరిపెడ/దంతాలపల్లి

మహబూబాబాద్ జిల్లా మరిపెడ పురపాలక సంఘం పరిధిలో రెండు ప్రధాన జాతీయ రహదారులు ఉన్నాయి. రోడ్లు ఇరుకుగా మారి అధ్వానంగా దర్శనమిస్తూ ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు రోడ్లు దెబ్బతిని గుంతలయంగా మారాయి. ముఖ్యంగా 365 జాతీయ రహదారి ములుగు , మల్లంపల్లి నుండి వయా నల్లబెల్లి, నర్సంపేట, పెద్ద గూడూరు, మహబూబాబాద్, కురవి మరిపెడ (బంగ్లా) నుండి నకిరేకల్ మీదగా ఏపీలో లో చిత్తూరు జిల్లా రేణిగుంట వరకు వెళుతుంది. మరో రెండో ప్రధానమైన 563 జాతీయ రహదారి కరీంనగర్ నుండి వయా వరంగల్, తొర్రూర్, మరిపెడ (బంగ్లా) నుండి ఖమ్మం మీదుగా రాజమండ్రి వరకు వెళుతుంది. కాగా మరిపెడ పురపాలక సంఘంగా ఏర్పడిన నేపథ్యంలో మెయిన్ రోడ్డు పై సెంటర్ లైటింగ్ కోసం మధ్యలో డివైడర్ నిర్మించగా రోడ్లు ఇరుకుగా మారాయి. కరీంనగర్, ఇనుగుర్తి తొర్రూరు, నెల్లికుదురు ప్రాంతాలనుండి గ్రానైట్ లారీలు ఓవర్ లోడ్‌తో ఖమ్మం వైపు రాకపోకలు సాగిస్తుంటాయి. అనుమతి లేని ఓవర్ లోడ్ లారీల వల్ల రోడ్లు మొత్తం ధ్వంసం అవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. డివైడర్లు సైతం ప్రమాదాలకు దెబ్బతింటున్నాయని పట్టణ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారుల నిర్మాణం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లు ఖర్చు పెడుతున్న రోడ్లు అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే అన్న చందంగా మారింది. రోడ్లు భవనాల శాఖ అధికారులు సకాలంలో స్పందించి రోడ్డు నిర్మించడంలో విఫలం అయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో మరిపెడలో బైపాస్ రోడ్డు నిర్మించాలా ? లేదా.. ఫ్లైఓవర్ రోడ్డు నిర్మించాలనే అంశంపై రాజకీయ వర్గాలు అనేక చర్చలు జరిపి గాలికొదిలేశాయి. ఈ రోడ్ల సమస్య నూతనంగా ఏర్పడిన మరిపెడ మున్సిపాలిటీకి కక్కలేక మింగలేక ఉన్నట్టు తెలుస్తోంది. రోడ్లపై ప్రమాదాల జరిగితే జాతీయ రహదారుల అధికారులు సరైన సమయంలో స్పందించడం లేదని వాహనాదారులు ఆరోపిస్తున్నారు. చివరికి మున్సిపాలిటీ అధికారులే చొరవ తీసుకొని వాటిని తొలగించాల్సిన పరిస్థితి వస్తుందని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి జాతీయ రహదారుల రోడ్డు విస్తరణ పనులను త్వరగా టెండర్ పిలిచి పనులను ప్రారంభించి ఇరుకు రోడ్లు లేకుండా చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు.

నిత్యం ప్రమాదాలు...

జాతీయ రహదారీపై ప్రయాణం అంటే ఎవరైనా హ్యాపీగా వెళ్లొచ్చని అనుకుంటారు. వరంగల్-ఖమ్మం 563వ జాతీయ రహదారి, దంతాలపల్లి- సూర్యాపేట రహదారి అంటే మాత్రం అందరూ భయపడుతూ ఉన్నారు. అక్కడక్కడ ఉన్న గుంతలపై ప్రయాణం చేయడానికి జంకుతున్నారు. ప్రమాదకరంగా మారిన చోట ఇంజినీరింగ్ అధికారులు కనీసం డాంబర్‌తో ప్యాచ్ వర్క్ చేసిన బాగుండేది ఇలా పట్టించుకోకపోవడం వల్ల ఇటీవలే ముగ్గురు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని ఆరోపిస్తున్నారు. మరో ముగ్గురు చావు బతుకులో ఉండి బయటపడ్డా రని పేర్కొంటున్నారు. దంతాలపల్లి నుంచి సూర్యాపేటకి వెళ్లే ప్రధాన రోడ్డు మార్గం పెద్ద పెద్ద గుంతలతో అస్తవ్యస్తంగా ఉండడంతో గురువారం రాత్రి కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన కొరుగు సోమయ్య ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి తలకి తీవ్ర గాయాల య్యాయి. ఇలా రోడ్డు ప్రమాదాలు తరచుగా జరిగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోకపోవడంతో వాహనదా రులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత రోడ్డు రవాణాశాఖ అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టి ప్రమాదాల నివారించాలని మండల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం

సీఐటీయూ, వ్యకాస జిల్లా కార్యదర్శులు

కుంట ఉపేందర్, అల్వాల వీరయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్



కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక బడ్జెట్ ప్రవేశ పెట్టిందని, క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో బీజేపీ ప్రభుత్వం నుండి దేశాన్ని కాపాడుకోవాలని సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శులు కుంట ఉపేందర్, అలవాల వీరయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ ప్రయోజనాల కోసం దేశ స్వాతంత్ర్యాన్ని స్వావలంబనను తాకట్టు పెడుతూ, నిత్యం స్వదేశీ జపం చేస్తూ విదేశీ సంస్థలకు సాగిలా పడుతుందని విమర్శించారు. జాతీయ వనరులను, సంపదను ధ్వంసం చేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలని అన్నారు. కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని అన్నారు. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, స్కీం వర్కర్లని కార్మికులుగా గుర్తించాలని, అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ధరల పెరుగుదలను అరికట్టాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్న వ్యకాస, సీఐటీయూ జిల్లా నాయకులు కుర్ర మహేష్, బత్తుల వెంకన్న, రవి, హరి, సారయ్య వెంకటనారాయణ, హేమ, బాలు, శ్రీను, కాంతి, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

అటవీ సంరక్షణ సవరణ బిల్లును వ్యతిరేకించాలి

తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్









అటవీ సంరక్షణ సవరణ బిల్లును వ్యతిరేకించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సాంక్రియతండాలో బానోత్ వెంకన్న అధ్యక్షతన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హరినాయక్ హాజరై మాట్లాడుతూ ఏటా ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరపాలని ఐక్యరాజ్య సమితి నిర్ణయించిందని, కానీ పాలక ప్రభుత్వాలు ఈ దినోత్సవాన్ని నిర్వహించడంలో సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని అన్నారు. లక్షల కోట్ల విలువైన అడవి సంపదపై కార్పోరేట్ల కన్ను పడ్డదని ఆదివాసీలను ఖాళీ చేయించే పని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం లోనే ఒక నిర్దిష్టమైన రూపం దాల్చిందన్నారు. అంతకు ముందు కూడా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ప్రైవేటు సంస్థలు ఆదివాసీలను, అడవులన్నీ కొల్లగొట్టాలని 20ఏండ్లుగా ప్రయత్నం చేస్తున్నారని అన్నారు రాష్ట్రంలో ఆదివాసులకు జీవనాధారమైన పోడు భూములను గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆక్రమణ కొనసాగిస్తూనే ఉన్నదని అన్నారు. వ్యతిరేకించిన ఆదివాసీలు, విప్లవకారులపై దాడులు కొనసాగిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకు వస్తున్న ఆదివాసీ వ్యతిరేక చట్టాలన్నింటిని వ్యతిరేకిస్తూ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గిరిజన సంఘం జిల్లా నాయకులు రెడ్యానాయక్, పార్వతి, అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

గూడూరు : ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని గూడూరు మండల కేంద్రంలో ఘనంగా ఆదివాసులు నిర్వహించారు. మండల కేంద్రంలోని కొమరం భీం కాలనీ నుండి ఆదివాసీ సంప్రదాయాల నృత్యాలతో మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద ఉన్న కొమరం భీం విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆదివాసి నాయకులు మాట్లాడుతూ .. రాజ్యాంగం వచ్చి 76 సంవత్సరాలైనా కూడా ఆదివాసీలు ఇంకా అరణ్యంలోనే జీవించాల్సిన పరిస్థితి ఉందన్నారు. అడవిని నమ్ముకుంటూ బ్రతుకుతున్న ఆదివాసీలకు ఆ అడవిపై కూడా హక్కు లేకుండా చేస్తున్నారని అన్నారు. ఏజెన్సీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని మట్టేవాడ, జగన్నాయకులగూడెం, మచ్చర్ల, గ్రామాలలో ఆదివాసి దినోత్సవం నిర్వహించారు. గూడూరు దొర పొడుగు కృష్ణమూర్తి, ఉద్యోగుల సంఘ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, ముయ్యబోయిన వెంకన్న, దారం స్వామి, పూణేం సమ్మయ్య ,కాక నరసయ్య, కొట్టెం రవీందర్, దబ్బకట్ల రమేష్, ఉకేలక్ష్మయ్య, మోకాళ్ళ వెంకన్న, ముఖర్జీ ,తుడుంబెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్, దాట్ల నాగేశ్వరావు, బొల్లి సారయ్య, పూనెం యాకయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

కొత్తగూడ : ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుండి ఆదివాసి ప్రజా ప్రతినిధులు దొరపటేళ్లు యువతీ యువకులు, మహిళలు విద్యార్థులు ఆదివాసి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీల సాంప్రదాయం ప్రకారం నృత్యం చేస్తూ కొమరం విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి కొమరంభీమ్ విగ్రహానికి పూలమాలవేసి ఆదివాసి జండా ఆవిష్కరణ చేశారు. ఆదివాసి ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ కుంజ నర్సింహారావు, ఆదివాసి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు పూనెం సందీప్, దనసరి రాజేష్, భాస్కర్, నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు వాసం నరసయ్య తదితరులు పాల్గొన్నారు

బయ్యారం: ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల కేంద్రంతోపాటు కంబాలపల్లి గ్రామ సొసైటీ డైరెక్టర్ తెల్లం బిక్షం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొమరం భీమ్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘ నాయకులు శివకుమార్, వెంకన్న, అనిల్, వినోద్, మురళి, దుర్గారావు, ఆదివాసీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వికాస్‌లో ఘనంగా ఆదివాసీ దినోత్సవం

నవతెలంగాణ-తొర్రూరు



డివిజన్ కేంద్రంలోని వికాస్ పాఠశాలలో శుక్రవారం ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థుల వివిధ ఆ దివాసీ వేషధారణలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. వారి సంస్కృతీ, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా నృత్య ప్రదర్శనలు, వస్తువుల ప్రదర్శన ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ ఆదివాసీల జన జీవనం, సంప్రదాయాలు, సంస్కృతీ, చరిత్రను ముందు తరా లకు తెలియజేసేలా ఉంటాయని అన్నారు. ప్రిన్సిపల్స్ వేణు మాధవ్, నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దాతల తోడ్పాటు అభినందనీయం : తహసీల్దార్

నవతెలంగాణ-పెద్దవంగర

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు దాతల సహాయం తోడ్పాటు అందిస్తుందని తహసీల్దార్ వీరగంటి మహేందర్ అన్నారు. శుక్రవారం మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో తొర్రూరు డిపో విజిలెన్స్ కానిస్టేబుల్ గూడెల్లి ప్రేమలత పుట్టినరోజును పురస్కరించుకొని మండలంలోని కేజీబీవీ విద్యార్థులకు డిక్షనరీస్, స్టడీ మెటీరియల్స్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల సౌకర్యార్థం స్టడీ మెటీరియల్స్ అందజేయడానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కషి చేయాలి అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి గంగారపు స్రవంతి, మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఫౌండర్ సిరికొండ విక్రమ్ కుమార్, సంస్థ ప్రతినిధులు కాసోజు రాజేష్, ధరావత్ చరణ్, బానోత్ సాగర్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



కేరళ వయనాడ్ బాధితుల కోసం సీపీఐ(ఎం) విరాళాల సేకరణ

నవతెలంగాణ-మహబూబాబాద్

కేరళ వయనాడ్ బాధితులను ఆదుకునేందుకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో విరాళాలు సేకరించినట్లు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి తెలిపారు. శుక్రవారం స్థానిక కొరివి గేటు వద్ద విరాళాల సేకరణ ప్రారంభించి పట్టణంలో సేకరణ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. అధిక వర్షాలతో కొండ చర్యలు విరిగిపడి వరదలతో అల్లాకల్లోలమైన వయనాడ: బాధితులను ఆదుకునేందుకు మానుకోట ప్రజలు ఆర్థిక సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి సీతారాంనాయక్, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు రావుల రాజు, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు బానోత్ వెంకన్న, ఎర్ర శ్రీనివాస, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి హరినాయక్, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో...

కేరళ వాయనాడ్ వరద బాధితల కు అండగా మానుకోట పట్టణంలో శుక్రవారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం నుండి రైల్వే స్టేషన్ వరకు ఇరువైపులా ఉన్న షాపుల నుండి విరాళాలు సేకరించారు. మానుకోట పట్టణంలో నాలుగు టీములుగా పట్టణ నాయకులు నాయకత్వం వహించి విరాళాలు సేకరించారు. నిధులను పార్టీ రాష్ట్ర కమిటీకి అందజేయనున్నారు. విరాళాల కార్యక్రమాన్ని విజయవంతం చేసిన షాపు యజమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు అల్లి శ్రీనివాస్ రెడ్డి, చీపిరి యాకయ్య, పట్టణ కమిటీ సభ్యులు, యమగాని వెంకన్న తోట శ్రీనివాస్, నాయకత్వం వహించారు. ఎస్‌కే జానీ, ఎడబోయిన శ్రీనివాస్, బేతమల్ల వెంకటాద్రి, పడిదల వినోద, దొడ్డ రాజేశ్వరి, రమణ బోయిన కవిత కట్లోజ్ విజయ, వంకాయల గోపిచంద్, నల్ల రమాదేవి, కొయ్యల సైదమ్మ, గుంజ లక్ష్మయ్య, ఎస్‌కే పాషా, తిరుపతమ్మ, జాన్వి పాల్గొన్నారు.



ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

జెండా ఎగరేసిన జిల్లా
యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు రవి చందర్
కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన
రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ ధనసరి సూర్య

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రవిచందర్ ఆధ్వర్యంలో శుక్రవారం యువజన కాంగ్రెస్ 64ఆవిర్భవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తనయుడు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రెటరీ ధనసరి సూర్య ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి శుభకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ సోదరుడు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి ప్రజా సమస్యలపై పరిష్కారం అయ్యేలా కష్టపడాలన్నారు. అనంతరం ములుగు జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోతు రవిచందర్ 64యువజన కాంగ్రెస్ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరణ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ అభ్యర్థి అశ్విన్ రాథోడ్, యూత్ కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షుల అభ్యర్థి ఇస్సార్ ఖాన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల అభ్యర్థి మారం సుమన్‌రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వంశీ, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నేపాల్‌రావు, అన్ని మండలాల అధ్యక్షులు హాజరయ్యారు.



స్వచ్ఛదనం-పచ్చదనంలో మాస్ ప్లాంటింగ్ ప్రోగ్రాం

నవతెలంగాణ-గోవిందరావుపేట

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పసర, మేడారం, లింగాల, తాడువాయి రేంజీల పరిధిలో మాస్ ప్లాంటింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ముందుగా పసర రేంజ్ కార్యాలయం నుంచి విద్యార్థులతో నాలుగు రేంజీలకు సంబంధించిన అటవీ శాఖ సిబ్బంది భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు మొక్కలు నాటడం అనే కార్యక్రమంపై అవగాహన కల్పించారు. కొత్త నాగారం నర్సరీ నుండి మాస్ ప్లాంటింగ్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పసర రేంజ్ అధికారి మాధవి శీతల్ మేడారం రేంజ్ అధికారి ఎల్లయ్య లింగాల తాడువాయి రేంజ్ అధికారి కోటి సత్తయ్యలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

తాడ్వాయి : మండలంలోని కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డ్రై డే లో భాగంగా శుక్రవారం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు స్వచ్ఛతనం పచ్ఛదనం కార్యక్రమాన్ని వైద్యాధికారి మెడికల్ ఆఫీసర్ రంజిత్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించారు. స్వచ్ఛ ధనంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పిచ్చి మొక్కలను పీకి ఏరివేశారు. పరిసరాలను పరిశుభ్రం చేశారు. పచ్ఛదనంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రంజిత్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిసర పరిశుభ్రత పాటించి, సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండాలన్నారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సమ్మయ్య, ఫార్మసిస్ట్ శివరంజని, స్టాఫ్ నర్స్ సంతోషి, ల్యాబ్ టెక్నీషియన్ కురుసం శ్రీధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా నాగుల పంచమి వేడుకలు

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం నాగుల పంచమి (గరుడ పంచమి) వేడుకలు శుక్రవారం ఘనంగా సాగాయి. ఆలయంలో కొలువుదీరిన శ్రీ నాగేంద్ర శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారికి విశేష పంచామతాభిషేకాలు నిర్వహించారు. ఇష్ట దైవమైన నాగమయ్యను భక్తులు కొలిచి మొక్కలు చెల్లించారు. మహిళలు పుట్టలో పాలు పోసి పుట్ట బంగారం ధరించారు. ఆలయ అర్చకులు టీవిఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు సాగాయి. ఈ కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలోని శ్రీ అభయ నాగేంద్ర స్వామి ఆలయంలో నాగుల పంచమి వేడుకలను పురస్కరించుకొని దేవాలయాన్ని నిర్వాహకులు అలంకరించారు. మండలంలోని ప్రజలు నాగేంద్ర స్వామి ఆశీస్సుల కోసం తెల్లవారుజాము నుండి భక్తులు దర్శనార్థం వచ్చి పూజలు చేశారు. దేవాలయ అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని నిర్వాహకులు తెలిపారు.



ప్రమాదాల నివారణకు చెట్లకు రేడియం స్టిక్కర్లు

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాత్రివేళ మూల మలుపుల వద్ద ప్రమాదాల నివారణ కొరకు చెట్లకు రేడియం స్టిక్కర్స్ అంటిస్తున్నట్లు ఎస్ఐ కమలాకర్ తెలిపారు. శుక్రవారం ప్రమాదాల నివారణలో భాగంగా సిబ్బందితో కలిసి 153వ జాతీయ రహదారి వెంట మూల మలుపుల వద్ద ఉన్న చెట్లకు రేడియం స్టిక్కర్స్ అంటించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కమలాకర్ మాట్లాడుతూ రాత్రి వేళలో రహదారి పక్కన గల చెట్లను గుద్దుకొని తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఉండటం వల్ల ప్రమాదాల నివారణకై చెట్లకు రేడియం స్టిక్కర్స్ అతికించినట్టు తెలిపారు. లైట్ ఫోకస్‌కు రేడియం స్టిక్కర్లు మెరుస్తుండడం వల్ల ప్రమాదాన్ని వాహనదారుడు గుర్తించే అవకాశం ఉండి ప్రమాదం నివారణ జరుగుతుందని అన్నారు. వాహనదారులు ఇది గమనించి ప్రమాదాల నివారణలో కలిసి రావాలని సూచించారు.

గంగారంలో సీసీ కెమెరాలపై అవగాహన

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని గంగారం గ్రామపంచాయతీలో శుక్రవారం ఎస్సై ననిగంటి శ్రీకాంత్‌రెడ్డి గ్రామస్తులకు, వ్యాపారస్తులకు సీసీ కెమెరాలపై అవగాహనకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సీసీ కెమెరాలు దొంగతనాలు నిర్మూలించేందుకు, వాస్తవాలు తెలుసుకోవడానికి ఉపయోగ పడుతాయని తెలిపారు. డయల్ 100కు ఫోన్ చేసిన ఐదు నిమిషాల్లో పోలీసులు బాధితుల వద్దకు చేరుకుంటారని తెలిపారు. సీసీ కెమెరాల వల్ల నేరాల సంఖ్య అదుపులోకి వస్తుందని, నేరాలను



త్వరగా పట్టుకోవడంలో సీసీ కెమెరాలు దోహదపడతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పూజారి రమేష్, మాజీ సర్పంచ్ గౌరబోయిన నాగేశ్వరరావు, తెలంగాణ కలుగీత కార్మిక సంఘం సీనియర్ నాయకుడు బెల్లంకొండ రోశయ్య, యూత్ సంఘాల నాయకులు, ఆదివాసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జీవకోటి మునుగడకు మొక్కలే ఆధారం

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ -నర్సంపేట

జీవకోటి మునుగడకు మొక్కలే ఆధారమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని లక్నెపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణంలో వన మహోత్సవంలో ఉపాధ్యాయులు, అధికారులు విద్యార్థులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్ఛదనాన్ని పెంపొందించాలన్నారు. విద్యార్థి జన్మదినం సందర్భంగా మొక్కను విద్యార్థిచే నాటించి, నాటిన మొక్కలను బాధ్యతతో సంరక్షించాలన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛతనం-పచ్ఛదనంపై నిర్వహించిన వ్యాసరచన, వకత్వ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో గత ఐదు రోజులుగా పచ్ఛదనం స్వచ్ఛతను కార్యక్రమంలో చేసిన స్వచ్ఛత పనుల గురించి కలెక్టర్ ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛందనం పచ్ఛదనం కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించి తమ గహాలను పరిసరాలను గ్రామాలను నీరు నిల్వ ఉండకుండా, పిచ్చి మొక్కలు పెరగకుండా శుభ్రంగా ఉంచుకొని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. జెడ్పీ పాఠశాలలో భారతరత్న, మాజీ ప్రధానమంత్రి పీవీ. నరసింహారావు విగ్రహానికి పూలమాలలు వేసి కలెక్టర్ నివాళులర్పించారు. అనంతరం లక్నేపల్లి గ్రామపంచాయతీ లో గల అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. అంగన్వాడి సెంటర్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జిల్లా బీసీ సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : ప్రతి ఒక్కరు మొక్కను నాటి సంరక్షిస్తే హరిత తెలంగాణ ఏర్పడుతుంది. నాటిన ప్రతి మొక్కను రక్షించాలని మండల ప్రత్యేక అధికారి గోవింద రాజన్ అన్నారు. మండలంలోని రుద్రగూడెం గ్రామపంచాయతీలో నిర్వహించిన స్వచ్ఛ ధనం పచ్ఛదనం కార్యక్రమంలో పాల్గొని అక్కడి ప్రజలతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేపించారు. పల్లె ప్రకతి వనంలో 100మొక్కలను, వైకుంఠధామంలో, తెలంగాణ క్రీడా ప్రాంగణంలో పాఠశాల విద్యార్థులచే 100 పువ్వుల మొక్కలను, నీడనిచ్చే మొక్కలను నాటారు. అవెన్యూ ప్లాంటేషన్‌లో చనిపోయిన మొక్కల స్థానంలో మళ్లీ 200 మొక్కలను నాటించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహామూర్తి, ఏపీవో వెంకటనారాయణ, పంచాయతీ కార్యదర్శి పద్మనాభ స్వామి, టెక్నికల్ అసిస్టెంట్ నాగరాజు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు, పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘ సభ్యుల శ్రమదానం

మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యులు గ్రామంలోని పల్లె ప్రకతి వనంలో శుక్రవారం శ్రమదానం చేసి ప్రకతి వనంలోని పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం మహిళా సభ్యులు వన మహోత్సవంలో భాగంగా పల్లె ప్రకతి వనంలో వివిధ రకాల మొక్కలను నాటారు. నాటిన మొక్కలను కాపాడే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. మండల



స్పెషల్ ఆఫీసర్ గోవిందరాజన్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో స్వచ్ఛధనం పచ్ఛదనం కార్యక్రమం నిర్వహించి శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహమూర్తి, పంచాయతీ కార్యదర్శి పద్మనాభ స్వామి, ఆశ వర్కర్లు ప్రేమలత, అనిత, వివో అంజలి, మహిళా సంఘం సభ్యులు లలిత, స్వప్న అనిత, సంధ్య శ్వేత, విజయ, రజిత, దివ్య ఉమా, సరిత, సుగుణ, ఇతర మహిళ సభ్యులు పాల్గొన్నారు.

పర్వతగిరి : ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత ను పాటించాలని డిసిఓ, పర్వతగిరి మండల ప్రత్యేక అధికారి బి.సంజీవరెడ్డి అన్నారు. మండలంలో స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా అనంతారం గ్రామంలో శుక్రవారం సందర్శించి వనమహోత్సవంలో భాగంగా స్కూల్‌లో మొక్కలు నాటారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత ను పాటించాలని సూచించారు. మరుగుదొడ్లు ఉపయోగించాలని, నీటిని పొదుపుగా వాడాలని, ప్లాస్టిక్ కవర్లు వాడకాన్ని తగ్గించాలని కాటన్ సంచులు, స్టీల్ బాక్సులు వాడాలని అందరితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎంపీడీఓ శంకర్ నాయక్ సబ్ స్టేషన్ లో మొక్కలు నాటి మహిళా సంఘం సభ్యులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో బాగంగా గోపనపల్లి,సి కె తండా,చింతనెక్కొండ గ్రామాల్లో మొక్కలు నాటారు.మండలం లోని సబ్ ఏనుగల్ సబ్ స్టేషన్ లో ఏ డి ఈ చంద్రమౌళి, ఏఈ రవి కుమార్‌లతో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, ఏపీఓ సుశీల్ కుమార్,ఈ సి రాజు, ఏపీఎం కష్ణమూర్తి,సిసిలు రవీందర్‌రాజు, కాంతయ్య, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు దివ్య, పాషా, రఘు, రమాదేవి, సరిత, యాకూబ్ పాషా, రాజు, ఏఎస్ఎం లు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ సమాఖ్య లీడర్లు , మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో వ్యవసాయ శాఖ ఏడి, వర్ధన్నపేట మండల ప్రత్యేక అధికారి సురేష్‌కుమార్ మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శుక్రవారం స్వచ్ఛతనం-స్వచ్ఛతనం కార్యక్రమంలో పాల్గొని వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఎంపీడీవో వెంకటరమణతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పరపల్లి గ్రామాన్ని దత్తత తీసుకున్నామని, గ్రామాన్ని అన్ని విధాలా అభివద్ధి చేసేందుకు సహకరిస్తానని తెలిపారు.కార్యక్రమంలో ఏపిఎం వేణు ఏపీవో నాగేశ్వరరావు, ఈసీ రాజు, సీసీ గోలి కొమురయ్య, పంచాయతీ కార్యదర్శి సహజ, ఆరోగ్య ఉప కేంద్రం డాక్టర్ గ్రామైక్య సంఘాల అధ్యక్ష కార్యదర్శులు కట్ట రజిత, దాడి భవాని, కొమరమ్మ, అనిత, సునీత, సమత, శ్వేత, గౌతమి, స్వప్న, వివోఏ మమత, అంగన్వాడి ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ అరబిందో హై స్కూల్‌లో..

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీ అరబిందో హై స్కూల్(శ్రీ చైతన్య)లో స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వర్ధన్నపేట సీఐ సూర్య ప్రకాష్, ఎస్.ఐ లు ప్రవీణ్ కుమార్,రాజు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పోలీస్ సిబ్బంది తో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దిలీప్ సింగ్, డీన్ వీరన్నసారయ్య, కళ్యాణి, రెహన విద్యార్థులు పాల్గొన్నారు.

రాయపర్తి : పల్లెలను పచ్ఛదనంగా మార్చాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పరిరక్షించాలని దాంతో ప్రకతి రమణీయంగా మారుతుందని మండల ప్రత్యేక అధికారులు నాగమణి, సురేష్ కుమార్‌నాయుడు అన్నారు. శుక్రవారం మండలంలోని కొండూరు గ్రామంలో పచ్ఛదనం స్వచ్ఛదనం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ..పచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమంతో గ్రామాలకు కొత్తశోభను తీసుకువస్తుంది అన్నారు. అందులో ఏపుగా పెరిగిన వివిధ రకాల మొక్కలు చూపరులకు కనువిందు చేస్తాయి అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కిషన్, ఎంపీఓ కూచన ప్రకాష్, ఏపీఓ కుమార్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు రాజు, మహేందర్, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : కాలుష్య కట్టడికే మొక్కల పెంపకమే ఏకైక మార్గమని, హరిత సంరక్షణ పైనే జీవకోటి మనుగడ ఆధారపడి నడుస్తోందని వరంగల్ ఈస్ట్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రవీందర్ అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలోనీ వ్యవసాయ మార్కెట్లో నెక్కొండ పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమంలో ఏసిపి కిరణ్ కుమార్, పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, డిఆర్ డిఓ కౌసల్యాదేవి, జేడిఏ ఉషా దయాల్ ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలే నేడు కాలుష్య కట్టడికి దోదపడుతూ జీవకోటికి ప్రాణవాయువులుగా మారాయని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతలను తీసుకొని భవిష్యత్ తరాల మనుగడ కోసం ప్రతి ఒక్కరు మొక్కలను సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, సూరిపల్లి సొసైటీ చైర్మన్ దామోదర్ రెడ్డి, తాసిల్దార్ రాజ్ కుమార్ , నెక్కొండ సిఐ చంద్రమోహన్, ఎస్సైలు మహేందర్, అరుణ్ కుమార్, కార్యదర్శి సదానందం, మార్కెట్ కార్యదర్శి కష్ణ మీనన్రావు, చల్ల శ్రీపాల్ రెడ్డి, రాచకొండ రఘు, కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, చెన్నకేశవులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు .

శ్రీ వికాస్ కళాశాలలో...

నెక్కొండలోని శ్రీ వికాస్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో కళాశాల డైరెక్టర్ల ఆధ్వర్యంలో తాసిల్దార్ రాజకుమార్, ఎస్ఐ మహేందర్ లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ ఆంజన్ రెడ్డి ,మధుకర్ రెడ్డి, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి

జిల్లా కలెక్టర్ దివాకర్

నవతెలంగాణ-వరంగల్ డెస్క్

ఆదివాసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని, గిరిజన చట్టాలను కచ్చితంగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవము సందర్భంగా శుక్రవారం ఐటీడీఏ కార్యాలయ ఆవరణంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఐటీడీఏ పీఓ చిత్రమిశ్రా, ఏఎస్పీ శివం ఉపాధ్యాయ కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముందుగా ఏటూరునాగారంలోని బస్టాండ్ నుంచి ఐటీడీఏ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐటీడీఏ కార్యాలయం ఆవరణలోని కొమురంభీం విగ్రహానికి కలెక్టర్, పీఓ చిత్రమిశ్రా, ఇతర అధికారులు, నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గిరిజన భవన్‌లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను కలెక్టర్ ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రాతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అదివాసులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసులు అంటేనే మానవత్వం అని, తాను చదువుకున్న సమయంలో ఆదివాసీ చట్టాలు గూర్చి పూర్తిగా తెలుసుకున్నారని అన్నారు. గిరిజనులు తమ సాంప్రదాయాలను కాపాడుకుంటూ గిరిజన చట్టాలపై అవగాహన కల్పించుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసిందని దీని ద్వారా గిరిజనులకు అందవలసిన పథకాలను అర్హులైన వారికి అందించడం జరుగుతుందని వివరించారు. వంద శాతం అన్ని పథకాలను అమలు చేస్తున్నామని, గిరిజన యువతి యువకులలో నైపుణ్యం పెంపొందించుకోవడానికి ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామని, రానున్న



రోజులలో ఆదివాసి గిరిజనుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా మాట్లాడుతూ తాను బాధ్యతలు చేపట్టిన అనంతరం ఐటీడీఏ పరిధిలోని అన్ని ఆదివాసి గిరిజన గ్రామాలను సందర్శించి ఆయా ప్రాంతాల్లోని వారి సమస్యలను తెలుసుకోవడం జరిగిందని, గిరిజనులు పరిష్కరించడానికి కృషి చేస్తున్న అని అన్నారు. రానున్న నెల రోజుల కాలంలో ఐటీడీఏ జనరల్ బాడీ సమావేశం నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని, తాము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివాసీ గిరిజనులు సహకరిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఐటీడీఏ అధికారులు సిబ్బంది తనకు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారని తెలిపారు.

ఏఎస్పీ శివం ఉపాధ్యాయ మాట్లాడుతూ మీ అందరికీ న్యాయం చేయడానికి ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీసులను సంప్రదించవచ్చని, లేదా పోలీస్ స్టేషన్‌కు నేరుగా వచ్చి కలిస్తే నేను కచ్చితంగా న్యాయం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు చేసిన ఆదివాసి నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. వేదికపై కలెక్టర్, పీఓ విద్యార్థినిలతో కలిసి నృత్యం చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ సత్యపాల్‌రెడ్డి, ఆదివాసీ సంఘాల నాయకులు వట్టం ఉపేందర్, పొడెం బాబు, పొడెం రత్న, పొదెం కష్ణప్రసాద్, పులసం బాబు, మైపతి సంతోష్, మైపతి అరుణ్, గొప్ప వీరయ్య కొముురం ప్రభాకర్, పులిశె బాలకష్ణ, కొప్పుల రవి, కబ్బాక శ్రావణ్, కోర్నిబెల్లి గణేష్, శ్రీకాంత్, ఐటీడీఏ ఎస్ఓ రాజ్‌కుమార్, ఏఓ సున్నం రాంబాబు, ఏఏఓ సంతోష్, డీడీ పోచం, ఈఈ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలి

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

గత నెలలో కేంద్ర ప్రభుత్వం తరఫున పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టారని,ఈ బడ్జెట్ రైతు కార్మిక,ప్రజా వ్యతిరేక బడ్జెట్‌గా ఉన్నదని, దీంతోసామాన్యులపై రూ.30వేల కోట్ల పన్నుల భారం విధిస్తే, సంపన్నులు, కార్పొరేట్‌లకు మాత్రం 29వేల కోట్ల రూపాయల రాయితీలు ఇచ్చారని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గపూర్‌పాషా సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జ్ఞానం వాసు విమర్శించారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను నిరసిసస్తూ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ పదేండ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా, ఉన్న ఉద్యోగాలను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను, ఆస్తులను కారు చౌకగా అమ్మకం పెట్టేందుకు,విదేశీ పెట్టుబడులను విచ్చలవిడిగా ఆహ్వానం పలికేందుకు ఈ బడ్జెట్ ఉన్నదన్నారు. గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. గిరిజనుల, దళితుల, బలహీన వర్గాల సంక్షేమానికి ఒరగబెట్టిందేమీలేదన్నారు.క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో రాబోయే కాలంలో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిట్టెం ఆదినారాయణ తుమ్మల వెంకటరెడ్డి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి శ్రీను వంకా రాములు సురేష్, రామారావు, రాంబాబు, మురళి, సుధాకర్ పాల్గొన్నారు.

యువత డ్రగ్స్ బారిన పడొద్దు

ములుగు ఓఎస్డీ మహేష్‌గీతే

బండారుపల్లిలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-ములుగు

యువత డ్రగ్స్ బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని ములుగు ఓఎస్డీ మహేష్‌గీతే అన్నారు. శుక్రవారం యాంటీ డ్రగ్ క్యాంపెయిన్‌లో భాగంగా మండలంలోని బండారుపల్లి టీజీఆర్ఎస్ హాస్టల్ ఆధ్వర్యంలో చేపట్టిన వాలీబాల్ పోటీలకు ఓఎస్డీ ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులు, యువతతో డ్రగ్స్ నిర్మూలిద్దాం-డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అనే పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఓఎస్డి మహేష్ గితే, డీఎస్పీ నలవాల రవీందర్ మాట్లాడారు. యువత దష్టి చెడు అలవాట్లు, మదకద్రవ్యలు వైపు వెళ్లకుండా శరీరక దఢత్వం మానసిక ఉల్లాసం కలిగించే క్రీడల వైపు మళ్లించాలని సూచించారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా ఉండలని, రోడ్లపై వేగంగా వాహనాలు నడుపకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. అనంతరం వాలీబాల్ క్రీడలను ఓఎస్డి ప్రారంభించారు. ఇందులో మొత్తం 13 మ్యాచ్‌లు పాల్గొనగా అంకన్నగూడెం, కన్నాయిగూడెంకు చెందిన టీమ్‌లు ఫైనల్స్‌కు చేరుకున్నాయి.ఫైనల్ మ్యాచ్‌లో కన్నాయిగూడెం, అంకన్నగూడెం పోటీపడగ హోరాహోరీ పోరులో



కన్నాయిగూడెం టీమ్ విజయం సాధించింది. విజయం సాధించిన టీంకు మొదటి బహుమతిగా రూ.5000నగదు, మెమెంటో, రెండవ బహుమతి సాధించిన టీంకు రూ.2000 రూపాయల నగదు, మెమెంటో,ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్లేయర్‌కు రూ.500 నగదు, మెమెంటో లను ములుగు పోలీస్‌ల తరుపున అందించారు.ఈ కార్యక్రమంలో ములుగు సీఐ శంకర్, ప్రిన్సిపాల్ అమత్‌రెడ్డి, జేసీ బాయ్స్ పిజిటి అంగ్లం-రంజిత్, ములుగు ఎస్హెచ్ఓ సిహెచ్ వెంకటేశ్వరరావు, ములుగు ఎస్సై-2 రామకష్ణ, పీడీలు మల్లయ్య, రాజ్‌కుమార్, వేణు,బి.జగదీష్, నాగేందర్, సిబ్బంది, పాల్గొన్నారు.

ఏఆర్ కానిస్టేబుల్‌కు స్వల్ప గాయాలు

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని 163వ జాతీయ రహదారిపై తిరుమల థియేటర్ ముందు ఇయర్ కానిస్టేబుల్ శ్రీకాంత్ రెడ్డి కి రోడ్డు ప్రమాదంలో శుక్రవారం స్వల్ప గాయాలయ్యాయి. వ్యక్తి స్టార్ హాస్పిటల్ వైపు నుండి తిరుమల థియేటర్ వైపు డివైడర్ దాటుతుండగా శ్రీకాంత్ రెడ్డి బైక్ తప్పించడంతో స్కిడ్ అయి రోడ్డు మీద బలంగా పడడంతో ఎడమ మోచేయి వద్ద స్వల్పంగా ఫ్యాచర్ అయింది. తల ఎడమవైపు బలంగా దెబ్బ తగలడంతో పాటు పన్ను విరిగింది. చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



గొత్తికోయలకు దోమతెరలు, బ్యాగులు అందజేత

నవతెలంగాణ-ములుగు

అడవులను ఆధారం చేసుకొని కొండకోనల్లో నివసించే ఆదివాసీల జీవనం విభిన్న సంస్కతి, సంప్రదాయమని కాంగ్రెస్ జిల్లా నాయకుడు కూరెళ్ల రామాచారి అన్నారు. తన తండ్రి కూరెళ్ల లక్ష్మయ్య 9వ వర్ధంతితో పాటు ఆదివాసీ దినోత్సవం కావటంతో శుక్రవారం లింగాపూర్ పరిధిలోని నందిపాడు గోత్తికోయ కుటుంబాలకు దోమ తెరలు, బ్యాగులు, దుస్తులు అందించారు. ఈ సందర్భంగా రామాచారి మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థంగా ప్రతి వర్ధంతికి ఏదో ఒక కార్యక్రమం చేస్తున్నామని, ఈసారి గొత్తికోయాలకు దోమ తెరలు, బ్యాగులు, దుస్తులు అందించడం సంతోషంగా ఉందనితెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేడారం ట్రస్టు బోర్డు డైరెక్టర్ కూరేళ్ళ రజిత, కూరేళ్ల రాజయ్య, సాంబయ్య, రాఘవేంద్ర చారి, కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

12శాతం రిజర్వేషన్ల కోసం పోరాడుతాం

ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ డాక్టర్ పిడమర్తి రవి



నవతెలంగాణ-మహబూబాబాద్

మాదిగలు పోరాటం చేస్తున్న రిజర్వేషన్లపై అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం అభినందనీయం అని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పిడమర్తి రవి అన్నారు. మాదిగలకు అనుకూలంగా సుప్రీం కోర్టులో తీర్పు వెలువడిన తర్వాత తొలిసారిగా శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడారు. రాష్ట్ర జనాభాలో ఉన్న మాదిగ, ఉప కులాలకు 12శాతం రిజర్వేషన్స్ కల్పించేలా పోరాటం కొనసాగిస్తామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చి అసెంబ్లీలో చట్టం చేయాలని కోరారు. ఎస్సీ-ఏలో మాదిగ ఉపకులాలు, ఎస్సీ-బీలో మాదిగలు, ఎస్సీ-సీ లో మాలలు, ఎస్సీ-డీలో మాల ఉపకులాలు ఉండేలా చూడాలని అన్నారు. 2014 నుండి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ ఇవ్వాలని మాదిగ జేఏసీ స్థాపించి డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. తాము మాదిగలకు 12శాతం రిజ ర్వేషన్స్ ఇవ్వాలని డిమాండ్ పెట్టిన రోజు ఏ ఒక్కరు మాట్లాడలేదని, ప్రస్తుతం అన్నీ సంఘాలు అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు జనాభా ప్రాతిప దికన రిజర్వేషన్స్ ఇవ్వాలనడం సంతోషకరమన్నారు. అనంతరం జిల్లా నాయకులు ఆయనను సత్కరించారు. ఈ సమావేశంలో ఏబీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగుర్తి సుధాకర్, మాదిగ జేఏసీ నాయకులు ముల్కల నరేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు తిప్పర్తి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి : సీఐ దేవేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించా లని మహబూబాబాద్ టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్‌లో ఏకశిలా ఏంజెల్ స్కూల్ లో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో సామాజిక అంశాలపై అవగాహన కల్పించి ఆయన మాట్లాడారు. షీ టీమ్స్ ఎస్ఐ సునందా, సిబ్బందితో కలిసి నూతన చట్టాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, షి టీమ్స్, గుడంబా, గంజాయి నివారణ, సీసీ కెమెరాల ఏర్పాటు పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోతే 1930కి పిర్యాదు చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్నాస్థానిక పోలీస్ స్టేషన్‌లోగానీ, డయల్100కు గాని తెలియజేయాలని సూచించారు.

బెల్టు షాపుల జోరు.. పట్టించుకోని అధికారులు

వైన్ షాప్ ముందు ఆందోలన... అంతలోనే ఒప్పందం

నవతెలంగాణ- దంతాలపల్లి

మండలంలోని ఓ వైన్ షాప్ ముందు శుక్రవారం మందుబాబులు ఆందోళనకు దిగారు... ఏమైందో ఏమో కానీ పోలీసులు, వైన్ షాప్ యాజమాన్యం, మధ్య సమన్వయంతో ఒప్పందం కుదుర్చుకున్న తీరు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలో వందల సంఖ్యలో బెల్ట్ షాపులకు యధావిధిగా మద్యం విక్రయిస్తూనా ఎక్సేంజ్ శాఖ, పోలీస్ శాఖ అధికారులు మాత్రం మాకు ఏమీ తెలియదు అన్నట్లు వ్యవహరిస్తున్న తీరును గమనించిన మండల ప్రజలు, పోలీస్ శాఖ, వైన్స్ యజమాన్యం మధ్య ఏమి లావాదేవులు జరుగుతున్నాయేమోనని ఆలోచనలో పడ్డారు. ఇలా పలు మార్లు ఆందోళనలు, ఒప్పందాలు జరుగుతున్న తీరును చూసి ఎక్సైజ్‌శాఖ, పోలీస్ శాఖ అధికారులు ఉన్నట్టా ? లేనట్లా ? అని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

పుట్టినరోజున సేవ చేయడం అభినందనీయం

కల్వల హై స్కూల్ హెచ్ఎం బండారు నరేందర్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

పుట్టినరోజు వేడుకల్లో వృథా ఖర్చులు చేయకుండా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కల్వల జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ అన్నారు. కల్వల ఉన్నత పాఠశాలలో శుక్రవారం కేసముద్రం లయన్స్ క్లబ్ సభ్యుడు సట్ల శివభరత్ సతీమణి కావ్య పుట్టినరోజు సందర్భంగా రూ.22వేల విలువైన టై, బెల్టులను 180 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థుల సమక్షంలో కావ్య కేక్ కట్ చేసి తన పుట్టినరోజును జరుపుకున్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమకు ఉన్న అవకాశాలను వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం లయన్స్ క్లబ్ కార్యదర్శి రావుల నవీన్ రెడ్డి, కోశాధికారి లక్కాకుల సత్యనారాయణ, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కె.చంద్రశేఖర్, పాస్ట్ జడ్పీలు చందా గోపి, యర్సం శ్రీరాములు, పాస్ట్ ప్రెసిడెంట్లు బోగోజు నాగేశ్వరాచారి, బెజ్జం ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయులు ఆర్‌యాకాంబ్రం, బాలశౌరెడ్డి, యాకాంబ్రం, శ్రీనివాస్, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అలుపెరగని పోరాటాలు చేస్తాం

టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-దంతాలపల్లి

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్) ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్ ఫెడరేషన్ ఉపాధ్యాయుల సమస్యల పట్ల అలుపెరుగని పోరాటం చేస్తుందని, ఈ నూతన విద్యా సంవత్సరంలో ప్రభుత్వం ఉపాధ్యా యులకు ప్రమోషన్లు బదిలీలు నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలను, పెండింగ్ సప్లమెంటరీ బిల్లులను, వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ అధ్యక్షులు తాళ్లూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి ఎనమాల శ్రీనివాస్, టి సురేంద్ర గుప్తా, బొమ్మ శ్రీనివాస్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ అలుపెరగని పోరాటాలు

జిల్లా అధ్యక్షులు కొరవి సుధాకరా చారి

నవతెలంగాణ-తొర్రూరు

ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఎస్టీయూటీఎస్ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరా చారి అన్నారు. శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఇటీవల బదిలీలు, ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సుధాకరాచారి మాట్లాడుతూ ఉద్యోగులకు 317 జీవో తో తలెత్తిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేసి, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు, డిఏలు ప్రభుత్వం నేటికీ విడుదల చేయక పోవడం బాధాకరం అన్నారు. 2022 జూలై నుంచి రావలసిన నాలుగు విడతల 14.56 శాతం డీఏ లను ప్రభుత్వం మంజూరు చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. అప్పటి వరకు దశలవారీగా పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రభుత్వం స్కావెంజర్లను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, డి. చంద్రమౌళి, శ్రీనివాస్, రమేష్, గుంటుక శ్రీనువాస్, హరికష్ణ చారి, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

విద్యుత్ శాఖ డీఈ మధుసూదన్

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం తొమ్మిది నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు సహకరించాలని డీఈ మధుసూదన్ రావు తెలిపారు. రెండవ శనివారం సబ్ స్టేషన్ నిర్వహణ, లైన్ల నిర్వహణ కారణంగా ఉదయం 9గంటల నుంచి 11 గంటల వరకు తొర్రూరు, హరిపిరాల, చర్లపాలెం, వడ్డే కొత్తపల్లి సబ్ స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని దీనికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

మహబూబాబాద్ : మహబూబాబాద్ పట్టణంలో నేడు శనివారం 10వ తేదీ నాడు మహబూబాబాద్ పట్టణంలోని మీద కాలనీలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్ ఏఈ నవ్య రెడ్డి తెలిపారు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగిస్తుననందున కంకరబోడు ఎన్జీవోఎస్ కాలనీ సిగ్నల్ కాలనీ, ఇందిరా కాలనీ, బ్యాంక్ కాలనీ, కష్టా కాలనీ ఏరియాలో ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదాని తెలిపారు వినియోగదారులు సహకరించాలని కోరారు.

స్వచ్ఛదనం-పచ్చదనం అంతంతే !

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ ప్రక్రియ కేవలం ఐదు రోజులకే పరిమితం కాకుండా నిరంతరం కొనసాగితేనే గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడనుంది. ఈ కార్యక్రమం అమలు చెప్పుకోవడం వరకే బాగుంది. ఆచరణలో అది ఆశించినస్థాయిలో కనిపించడం లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసినప్పుడు కొంతమేర పల్లెల్లో పారిశుద్ధ్యం మెరుగు పడుతుందనేది వాస్తవం. ఇంకా చాలా చోట్ల వ్యర్థాలు పేరుకుపోవడంతో ఆయా గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహణ అధ్వానంగా ఉంది.

కొరవడిన ప్రజాభాగస్వామ్యం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం కొరవడింది. ప్రభుత్వం ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించకపోవడం ప్రధాన కారణమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఐదు రోజులపాటు చేపట్టే కార్యక్రమాల ప్రణాళికలు సిద్ధం చేసుకుని, ఆ దిశగా ముందుకెళ్లేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. మొదటి రోజు మాత్రమే ప్రజలు భాగస్వాములయ్యారు. మిగిలిన రోజుల్లో సిబ్బందితో చేపడుతున్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని మురుగు కాల్వల్లో వ్యర్థాలు తొలగించడం, వీధుల్లోని రోడ్ల వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం, బావులు, తాగునీటి ట్యాంకుల్లో బ్లీచింగ్ పొడి చల్లడం, గోతుల్లో నీరు నిల్వ లేకుండా మట్టి పోయడం, వైద్య శిబిరాల ఏర్పాటు తదితర కార్యక్రమాలు సిబ్బంది చేత నిర్వహిస్తున్నారు. మండలంలోని తాడిచెర్ల, రుద్రారం, పెద్దతూండ్ల గ్రామాల్లో అంతర్గత రోడ్లపై,డ్రైనేజీల్లో చెత్తను తొలగించినప్పటికీ మళ్ళీ వ్యర్థాలు పేరుకు పోయాయి. దీంతో వార్డుల్లో అపరిశుభ్రంగా దర్శన మిస్తోంది. నాలుగు రోజులుగా స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం కొనసాగుతున్నా.. ఇక్కడి చెత్త తొలగించడం లేదని స్థానికులు చెబుతున్నారు. పరిసరాల్లో దుర్వాసన వ్యాపిస్తుందని, దోమల తీవ్రత ఎక్కువగా ఉందంటున్నారు.

నిరంతరం కొనసాగిస్తాం : ఎంపీడీఓ శ్యాంసుందర్

స్వచ్ఛదనం,పచ్చదనం కార్యక్రమం శుక్రవారంతో ముగుస్తున్నప్పటికీ.కలెక్టర్ ఆదేశాల మేరకు నిరంతరం కొనసాగిస్తాం. ఏ కార్యక్రమమైనా విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి. ప్రభుత్వ సంస్థల్లో వారంలో ఒక రోజు ఒక గంట పాటు ఎవరి సంస్థలో వారు శ్రమదానం చేసుకుంటే ఆ సంస్థ పరిసరాలన్నీ శుభ్రంగా తయారవుతాయి. అన్ని శాఖల సమన్వయంతో ముందుకెళ్తాం. గ్రామాలల్లో పచ్చదనం, పారిశుద్ధ్యం నిత్యం జరిగే కార్యక్రమమే. స్థానికులు చెత్తను ఎక్కడ పడితే అక్క వేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన కుండీల్లో వేయాలి.

ఆదివాసీల డిమాండ్లు నెరవేర్చాలి : ఎరుకల సంఘం

నవతెలంగాణ-తొర్రూరు

ఆదివాసుల హక్కులు,డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఎరుకల సంఘం మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నడిగడ్డ శైలజ ప్రభుత్వాన్ని కోరారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్క రించుకొని మండల కేంద్రంలో కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివాసి, గిరిజన తెగల హక్కులను రక్షించాలని అన్నారు. అడవుల మీద హక్కు ఉన్న ఆదివాసులనే నేడు అడవుల నుంచి తరిమే ప్రయత్నం చేస్తున్నారని,ఏళ్ల తరబడి భూమిని సాగు చేస్తుంటే అటవీ హక్కుల చట్టం పేరుతో ఆదివాసులను ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు హక్కు పత్రాలు మంజూరు చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసులకు వివిధ సదుపాయాలను కల్పించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకమైన నిధులను కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు నడిగడ్డ మానస, వరిగడ్డ నాగమణి,మాదగాని రమ, తొర్రూరు, దంతాలపల్లి మండలాల అధ్యక్షులు తిరుపతి ఏసు, మానుపాటి సారంగం,పెద్దవంగర కార్యదర్శి మాదగాని వెంకన్న, మాదగాని శ్రీను పాల్గొన్నారు.

బీరన్న కుటుంబానికి అండగా ఉంటా

మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ అల్లి బీరయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ శుక్రవారం ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ బీరయ్య ఉద్యమకారుడు అని ఉద్యమకారుడు కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. బీరయ్య అంతిమయాత్రలో శంకర్ నాయక్ తో పాటు పాల్గొన్నవారు సంకు శ్రీనివాస్ రెడ్డి, బండారు దయాకర్, ఎలబోయిన సారయ్య, నూకల వెంకటేశ్వర్లు, మంచాల యాకరాజ్యం, శ్రీరామోజు మహేశ్వరచారి, ఆవుల యుగంధర్, కంకల కుమారస్వామి, పలుస ఉపేందర్, కట్టయ్య, బాలకూమార్, తదితరులు పాల్గొన్నారు.

సేవలు అభినందనీయం : ఎంపీఓ పూర్ణచందర్‌రెడ్డి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

ఐటిసి ఎంఎస్కే భద్రాచలం వారి సహకారంతో ఎఫర్ట్ సంస్థ వారి ఆధ్వర్యంలో బయోడైవర్సిటీ కామన్ ల్యాండ్ ప్లాంటేషన్ లో భాగంగా చెట్లు నాటించడం అభినందనీయమని తొర్రూరు ఎంపీఓ వై. పూర్ణచందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూరు మండలం వెలికట్ట గ్రామంలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఐటిసి ఎమ్మెస్కే భద్రాచలం వారి సహకారంతో ఎఫర్ట్ సంస్థ వారు చెట్లు నాటించారు. ముఖ్యఅతిథిగా హాజరైన తొర్రూరు మండల ఎంపీఓ మాట్లాడుతూ బయోడైవర్సిటీ డెవలప్ మెంట్ లాంటి కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు ఐటిసి ఎంఎస్కే మరియు ఎఫర్ట్ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటించారు. రాబోయే రోజుల్లో చెట్లు లేక ఆక్సిజన్ కనుక్కోవలసిన పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భవిష్యత్తు తరాల వారికి బాసటగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, పంచాయతీ సెక్రటరీ ప్రభు, మెడికల్ ఆఫీసర్ మరియు సంస్థ ప్రతినిధులు కే రమేష్, టి. రమేష్, వంగాల రవీందర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నగూడెం వడ్డెర సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రామన్నగూడెం వడ్డెర సంఘం గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఆలకుంట్ల సాయిలు, ఉపాధ్యక్షులుగా బొంతం యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆలకుంట్ల సాంబరాజు, కోశాధికారిగా వల్లపు ఐలయ్య కార్యవర్గ సభ్యులుగా శివరాత్రి ఎల్లయ్య, బొంత దేవరాజ్, ఇరుగదిండ్ల వెంకటస్వామి, ఇరుగా దిండ్ల శ్రీను, ఓర్సు సారయ్య, బొంత వెంకన్న బొంత దేవరాజ్, ఇరుగ దిండ్ల యాకయ్య సంతోష్, సత్తయ్య, గుంజ విష్ణు, వల్లపు ఎల్లయ్య ఏకాగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. సంఘం సభ్యులకు ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కారం అయ్యేవరకు పోరాడుతానని అన్నారు

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-తొర్రూరు

డివిజన్ కేంద్ర మైన తొర్రూరు పట్టణంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయాలని స్థానిక తాసీల్దార్‌కు శుక్రవారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు రవిబాబు వినతిపత్రం అందజేశారు. అనంతరం తొర్రుర్ రూరల్ మండలం అధ్యక్షులు కస్తూరి పులేందర్ తో కలిసి మాట్లాడారు. తొర్రూరు డివిజన్ కేంద్రం ఏర్పడిన నాటినుండి నేటి వరకు తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఆర్డిఓ, డీఎస్పీ కార్యాలయాలు మాత్రమే ఏర్పాటు చేశారని, పట్టణ ప్రజల చిరకాల కోరిక అయినా సబ్ రిజిస్టార్ కార్యాలయం ఇంతవరకు ఏర్పాటు చేయలేదని అన్నారు. దినదినాభివద్ధి చెందుతున్న తొర్రూర్ డివిజన్ కేంద్రంలో భూమి క్రయ, విక్రయాయలు కూడా బాగానే జరుగుతాయని అన్నారు. తొర్రూరు డివిజన్‌కు సబ్ రిజిస్టార్ కార్యాలయం ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ ప్రాంతానికి రావాల్సిన నిధులు మహబూబాబాద్ రిజిస్టర్ కార్యాలయానికి వెళుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ మానుకోట జిల్లా అధ్యక్షుడు తూర్పాటి సాయి ముఖేష్, తొర్రూరు మండల ప్రధాన కార్యదర్శ కొండ యాకన్న, ఓ బి సి మోర్చా మండల అధ్యక్షుడు గుండా సురేష్, తొర్రూరు అర్బన్ ప్రధాన కార్యదర్శి జలగం రవీందర్, రాజేంద్ర, కొసిరబోయిన రామ్మూర్తి, చెన్నబోయిన రాజు యాదవ్, సారయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి

నవతెలంగాణ- నెల్లికుదురు

మండలంలోని మెచరాజుపల్లి గ్రామంలో ఎంపీపీఎస్ పాఠ శాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించినట్లు మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, మాజీ సర్పంచ్ వెలిశాల లక్ష్మి కాంప్లెక్స్ హెచ్ఎం మంగతాయి, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంపత్ రావు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంపత్‌రావు ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు దేవన్న చంద్రశేఖర్, జీవన్ భాస్కర్‌ను సన్మానించామన్నారు. అనంతరం మాజీ ఎస్ఎంసి కమిటీ చైర్మన్ కిరణ్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ-ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్పర్సన్ సుల్తానా, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ కోటగిరి కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు స్వామి శ్రావణి, స్వప్న, రజిత, పి.రమేష్,ఆర్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్యాంక్ నిర్మాణం పనులు నిలిపివేత

మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్

నవతెలంగా- తొర్రూరు

అమత పథకం కింద మంజూరైన మంచినీటి ట్యాంకును స్థానిక యతి రాజారావు స్మారక చిల్డ్రన్స్ పార్కులో నిర్మించడాన్ని నిలిపివేశామని మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్ శుక్రవారం వెల్లడించారు. స్థానిక ప్రజలు, క్రీడాభిమానులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు చేసిన విన్నపానికి సంబంధిత అధికారులతో మాట్లాడి సదరు మంచినీటి ట్యాంకును మరోచోట నిర్మించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ విషయాన్ని పాలకమండలిలో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నామని, అధికారులు, కాంట్రాక్టర్ సహకరించి ప్రజలకు సౌకర్యంగా ఉండేలా చూడాలని ఆయన కోరారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని తెలిపారు.



విద్యార్థులకు టై, బెల్టులు వితరణ

నవతెలంగాణ- కేసముద్రం రూరల్

కేసముద్రం లయన్స్ క్లబ్ సభ్యుడు సట్ల శివ భరత్ యొక్క ధర్మపత్ని కావ్య జన్మదినం సందర్భంగా కలవల హైస్కూల్లో ఉన్న 170 మంది విద్యార్థులకు రూ.22 వేల విలువగల టై, బెల్టుల ప్రధానోత్సవ కార్యక్రమం క్లబ్బు సెక్రటరీ రావుల నవీన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హై స్కూల్ ప్రధానోపాధ్యయులు బండారు నరేందర్, ఉపాధ్యా యులు , క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర్ మాజీ జెడ్పీ చందాగోపి యర్రం శ్రీరాములు, ట్రెజరర్ లక్కాకుల సత్యనారాయణ, సభ్యులు మారం సమ్మిరెడ్డి, చింత కరుణాకర్ ,రాపాక కుమారస్వామి, రాపోలు శ్రీనివాస్, శామకురి నర్సయ్య ,బెజ్జంప్రేమ్ కుమార్, బోగోజు నాగేశ్వర చారి, మంచెన సతీష్, సద్గురు, రాజు , తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ కు భారతరత్న అవార్డు ఇవ్వాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భగత్ సింగ్ కు భారతరత్న అవార్డు ఇవ్వాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భ వేడుకలను పురస్కరించుకొని వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేరెళ్ల జోసెఫ్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం చిన్నవయసులోనే వీరమరణం పొందిన భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చి, భారతరత్న అవార్డు ఇవ్వాలని జోసఫ్ ప్రభుత్వాన్ని కోరారు. 89 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమంలో అనేక కార్యక్రమాలు నిర్వహించి దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా, విద్యారంగల సమస్యల పరిష్కారం ధ్యేయంగా పని చేశారని వ్యాసరచన పోటీలో నూటయాభై మంది ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఒద్దుల సాకేత్ రెడ్డి, ఒంటరు రమేష్, గడ్డం స్వరూప, గోలి లావణ్య, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించిన యువత

పలువురు అభినందన



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని అడ్వాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోనీ 8వ వార్డులో గత కొద్ది రోజులుగా తాగునీటి సమస్యతో ప్రజలు అల్లాడుతున్నారు. ఈ వార్డులో ఉన్న బోర్ మోటార్ చెడిపోయి నెలరోజులు గడుస్తున్నా స్థానిక నాయకులకు,అధికారులకు ప్రజలు విన్నవించినా ఫలితం లేకపోవడంతో ఇదే గ్రామానికి చెందిన యువకులు రాజు,సురేష్, లక్ష్మన్,దేవేందర్ తదితరులు ప్రజల దాహార్తి తీర్చడానికి తమ సొంత ఖర్చులతో సింగిల్ పేస్ మోటార్ మరమ్మతులు చేపట్టి బోర్ బావిలో దించారు.దీంతో ప్రజల నీటి కష్టాలు తీరాయి. ఇందుకు పలువురు యువతను అభినందించారు.

కోటగుళ్లలో ఎస్ఐ దంపతుల పూజలు

నవతెలంగాణ-గణపురం



శ్రావణమాస శుక్రవారం నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరిం చుకొని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో గణపురం ఎస్ఐ రేఖ అశోక్, మమత దంపతులు స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. నందీశ్వరుని వద్ద నాగదేవుని పుట్ట వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు ఎస్సై దంపతులను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ సర్కిల్ పరిధిలోనిరౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్స్ కలిగిన వ్యక్తులకు శుక్రవారం మహాదేవపూర్ పోలిస్ స్టేషన్‌లో సిఐ రామచంద్రరావు సబ్ ఇన్‌స్పెక్టర్లు కలిసి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎటువంటి నేరాలకు పాల్పడకుండా సత్ప్రవర్తన కలిగి శాంతి భద్రతలకు విఘాతం కల్పించకుండా ఉండాలని సూచించారు. ఒకవేళ ఏవైనా కేసులలో తలదూరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్సైలు కే పవన్ కుమార్, థామస్ రెడ్డి, చక్రపాణి పాల్గొన్నారు.

కోటగుళ్లలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శ్రావణ శుక్రవారం పర్వదినంతో పాటు నాగుల పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు నాగరాజు కార్యక్రమాలు ప్రారంభించారు. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం నందీశ్వర అభిషేకం నిర్వహించారు. నాగుల పంచమి సందర్భంగా మహిళలు పుట్టలో పాలు పోసి ముక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు తీర్థప్రసాదాలను అందజేసారు.

కొనసాగుతున్న స్వచ్ఛందనం-పచ్చదనం

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని ప్లాస్టిక్ నిషేధం చేయాలని కోరుతూ వినూత్న రీతిలో ప్రచారం నిర్వ హించారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో స్పెషల్ అధికారి వీరభద్ర ఆధ్వర్యంలో, బొమ్మాపూర్ బ్రాహ్మణపెల్లి స్పెషలాధికారి కృష్ణ ఆధ్వర్యంలో, ఎల్కే శ్వరం కే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో, సూ రారం బెగుళూరు గ్రామాలలో స్పెషలాధికారి ప్రసాద్ ఆధ్వర్యంలో, రాపల్లి కోట ఎనకపెల్లి గ్రామాల్లో స్పెషల్ అధికారి రవికుమార్ ఆధ్వర్యంలో, అం బటిపల్లి పెద్దంపేట గ్రామాలలో స్పెషలాధికారి ఈ సమయ ఆధ్వర్యంలో ఎడపల్లి కొదురుపల్లి గ్రామాలలో స్పెషల్ అధికారి రవీందర్ ఆధ్వర్యంలో మదనపల్లి చంద్రపల్లి స్పెషల్ అధికారి ఎం ప్రభావతి ఆధ్వర్యంలో, మద్దుల పల్లి పలు గుల గ్రామాలలో స్పెషల్ అధికారి సిరీస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

నవతెలంగాణ-మహదేవపూర్

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతిచెందిన సంఘటన మహదేవపూర్ మండలంలో శుక్రవారం జరిగింది. అంబటిపల్లి గ్రామానికి చెందిన దగ్గు శాంతమ్మ(62), అతని కొడుకు దగ్గు వెంకటేశ్వరరావు, అతని కోడలు సంగీత కలిసి శుక్రవారం భూపాలపల్లి ఆసుపత్రికి వెళ్లి తిరిగి వస్తున్నారు. మార్గమధ్యంలో మహాదేవపూర్ గ్రామ శివారు అయ్యప్ప టెంపుల్ వద్ద వారు ప్రయాణిస్తున్న వాహనం ముందు టైరు అకస్మాత్తుగా పేలి అదుపుతప్పి రోడ్ ప్రక్కన ఆగి ఉన్న లారీని ఢీ కొట్టింది. ఇందులో ఉన్న శాంతమ్మకి బలమైన గాయాలు అవ్వడంతో భూపాలపల్లి 100 పడకల ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందింది. మృతురాలి పెద్ద కొడుకు రాజేశ్వరరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



నాణ్యమైన విలువలతో కూడిన పరిశోధనలు కొనసాగించాలి

ప్రభుత్వ పాలనా విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ వి.శోభ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

నాణ్యమైన విలువలతో కూడిన పరిశోధనలు కొనసాగించాలని ప్రభుత్వ పాలన విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ వి. శోభ తెలిపారు.శుక్రవారం రోజున కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ పాలన మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలన మరియు మానవ వనరుల విభాగం పరిశోధక విద్యార్థుల ప్రయోజనార్థం విభాగం అధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పీహెచ్. డి విద్యార్థులకు ఐదు రోజుల గేస్ట్ లెక్చర్ కార్యక్రమం ర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం చివరి రోజులో ముగింపు సమావేశం లో భాగంగా ప్రభుత్వ పాలన రిటైర్డ్ ప్రొఫెసర్ వి.శోభ ముఖ్య అధితిగా హాజరై "శాంప్లింగ్ టెక్నిక్స్" అనే అంశం పై మాట్లాడుతూ పరిశోధక విద్యార్థులకు పలు సూచనలు సలహాలు చేశారు,సామాజిక శాస్త్ర పరిశోధనలు విలువలతో కూడిన నాణ్యమైన పరిశోదనలు కొనసాగించాలని పరిశోదక విద్యార్థులు సామాజిక సమస్యలను అధ్యయనం చేయు సందర్భంలో పరిశోదక అంశం ఎంపిక,లక్ష్యం తో పాటు పరిశోధన ప్రాధమిక ఉదేశ్యాలు సార్వత్రిక ఆచరణకు ఉపయోగకరమైన సూత్రాలను ఆవిష్కరిచడం అధ్యయనం చేయవలిసిన జనం ఎక్కువగా వున్నపుడు శాంప్లింగ్ పద్ధతి వలన కొన్ని అంశాలని సూత్రికరించడం సాధ్యమవుతుందని తెలియజేశారు. శాంప్లింగ్ పద్ధతి వలన తక్కువ సమయం లో తక్కువ ఖర్చుతో కచ్చితమైన పరిశోధన పూర్తి చేయడానికి వీలవుతుందని దీనితో పరిశోదనలో కావలిసిన స్థిరత్వం విలువ ఏర్పడుతాయని తెలియజేశారు. అధ్యయనం చేయవలిసిన అంశాలు ఎక్కువగా వున్నపుడు సమయాన్ని శక్తిని సరిగా ఉపయోగించడంలో కచ్చితమైన ఫలితానివ్వడానికి విస్తత స్థాయిలో తప్పు లేకుండా పరిశోదించడానికి పన్నె%శీ%డు శాంప్లింగ్ పద్ధతుల వలన ఇది సాధ్యమవుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ తోట సత్యనారాయణ "సామాజిక శాస్త్రల పరిశోధన సమస్యలు సవాళ్లు"అనే అంశంపై మాట్లాడుతూ పరిశోధకులు భావనాత్మకమైనటువంటి పరిశోధనను నిర్వహించడమే ప్రధాన సమస్య అని శాస్త్రియ సామాజిక యధార్థ, విలువలతో కూడిన పరిశోధన జరగాలని ప్రభుత్వాలు కూడా పరిశోధనకవసరమైన సరైన నిధులు సమాకూర్చాలని పరిశోదనలో నాణ్యత సాంకేతికత అంశాలపై పరిశోదకులు కచ్చితంగా దష్టిసారించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలనా సీనియర్ ప్రొఫెసర్ చైర్మన్ బోర్డు అఫ్ స్టడీస్ ప్రొఫెసర్ తోపుచర్ల యాదగిరిరావు, విభాగం అధ్యాపకులు,డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు,డాక్టర్ చీకటి శ్రీను,డాక్టర్ బుర్రి ఉమా శంకర్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

అనుమతి లేని కళాశాలలో విద్యార్థులు చేరవద్దు: రిజిస్ట్రార్ మల్లారెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

అనుమతి లేని కళాశాలల్లో విద్యార్థులు చేరవద్దు అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ మల్లరెడ్డి శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు, డిగ్రీ ప్రవేశాలు పొందిన విద్యార్థులు సదరు కాలేజీ యొక్క విశ్వవిద్యాలయ అనుబంధం కుడా పరిశీలించాలని,దీనికి సంబంధించి విశ్వవిద్యాలయ డీన్, కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్ కార్యాలయం లో కుడా సమాచారం తీసుకోవచ్చు అని, కొన్ని కళాశాలలు పేరు మార్చుకొని, అడ్రస్ మార్చు కొని, మానేజ్మెంట్ మార్చుకొని విశ్వవిద్యాలయ అనుబంధాన్ని చూపుతూ డిగ్రీ ప్రవేశాలు చేపడుతునట్టు తమ దష్టికి వచ్చిన నేపధ్యంలో ఆచార్య మల్లారెడ్డి ప్రకటన విడుదల చేసినట్టు తెలిపారు, సదరు కాలేజీ లో చేరిన విద్యార్థులకు విశ్వవిద్యాలయానికి ఎటువంటి సంబంధం ఉండదని స్పష్టం చేసారు, కేవలం తెలంగాణా ఉన్నత విద్యామండలి అనుమతి తో పేరు, అడ్రస్, మానేజ్మెంట్ మారిన కళాశాలకు మాత్రమే విశ్వవిద్యాలయం గుర్తింపు ఇస్తుంది అని స్పష్టం చేసారు.

క్విట్ ఇండియా మూమెంట్ ర్యాలీ

పాల్గొన్న నకిరేకంటి మోహన్ గౌడ్



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

దేశవ్యాప్తంగా జరుగుతున్న క్విట్ ఇండియా మూవ్మెంట్ డే సందర్భంగా శుక్రవారం గన్ పార్క్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గరెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి కుసుమకుమార్, తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ ఇన్చార్జ్ పి నిరంజన్ అరవింద్ జాతీయ జెండా ఊపిశాంతి ర్యాలీ ప్రారంభించారు.సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి సేవాదళ్ నాయకులు కషి మరువలేనిదని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ ప్రభుత్వంలో సమచిత స్థానం కల్పిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా సేవాదాల అధ్యక్షులు నకిరేకంటి మోహన్ గౌడ్, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుల్లపల్లి సురేందర్ గౌడ్, మోహన్ రామ్ సింగ్, వరంగల్ జిల్లా నాయకురాలు కర్ణకంటి అరుణ, ఇమ్మడి ప్రసన్న, యస్. కె. పాషా తదితరులు పాల్గొన్నారు.

నికార్సయిన కమ్యూనిస్టు యోధులు బుద్ధదేవ్ భట్టాచార్య

నవతెలంగాణ-శాయంపేట

సీపీఐ(ఎం) పొలిట్బ్యూరో మాజీ సభ్యులు, పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మరణం పట్ల పార్టీకి తీరని లోటు అని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీశ్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుద్ధదేవ్ భట్టాచార్య అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించడం బాధాకరమని చెప్పారు. ఆయన యువజనుడిగా ఉన్నప్పటి నుంచి కమ్యూనిస్టు ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. సుదీర్ఘకాలం పాటు మంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. 2000 నుంచి 2011 వరకు ముఖ్యమంత్రిగా పశ్చిమబెంగాల్కు సేవలందించారని వివరించారు. ఆ రాష్ట్ర అభివద్ధికి విశేష కషి చేశారని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడంలో, పరిశ్రమలను నెలకొల్పడంలో క్రియాశీలకపాత్ర పోషించారని అన్నారు. ఆయన మరణానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వేయర్ను సన్మానించిన తహసిల్దార్ నాగరాజు

నవతెలంగాణ-నడికూడ:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల అధికారుల బదిలీల్లో భాగ ంగా డివిజన్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వేయర్ పవన్ కుమార్ హనుమకొండ ఆర్డీఓ కార్యాలయానికి బదిలీపై వెళ్తున్న క్రమంలో నడికూడ తహసిల్దార్ కార్యాలయానికి రాగా మండల తహసిల్దార్ నాగరాజు మండల సర్వేయర్ లక్ష్మీప్రసన్న పవన్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నాగరాజు మాట్లాడుతూ తోటి అధికారులతో సన్నిహితంగా పని చేస్తూ అందరి మన్ననలు పొందాలని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబర్చాలి

కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్

నవతెలంగాణ-హసన్పర్తి

జీవితం చాలా విలువైనదని ప్రతి ఒక్కరు సంపద కన్నా ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబర్చాలని కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్పర్తిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కందుకూరి నందయ్య కుటుంబాన్ని శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మతో కలిసి ఆయన పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ఎంతో మంది అనారోగ్య కారణాలతో మృత్యువాతకు గురవడమే కాకుండా చిన్నతనంలోనే వారి కుటుంబాలను చిద్రం చేసుకుంటున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబర్చి ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య పథకాలను సద్వినియోగం చేసుకొని తమ జీవితాలను, కుటుంబాలను కాపాడుకోవాలన్నారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ వెంట మృతుని కుటుంబ సభ్యులు కందుకూరి శ్రీకాంత్, దినేష్, గంట నాగేశ్వర్రావు, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్, గంట సత్యం, సంతోష్రెడ్డి, శీలం భిక్షపతి తదితరులున్నారు.

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ను అందించాలి



ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ , విద్యుత్ భవన్, కార్పొరేట్ కార్యాలయంలో నేడు సంస్థ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి హన్మకొండ సర్కిల్ ఎస్ఈ ,డీఈ, ఏడీఈ, ఏఈ ఆపరేషన్, కన్స్ట్రక్షన్ , కమర్షియల్ , ఎం ఆర్ టి , డి పి.ఈ శాఖలు, ఎస్ఏఓ. ఏఏ ఓ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశం లో సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ. లైన్లు ట్రాన్స్ఫార్మర్ల నిర్వహణ విధిగా చేపట్టడం వలన అంతరాయాలు బ్రేక్ డౌన్స్ చాలా వరకు తగ్గుతాయని అన్నారు. ట్రాన్స్ఫార్మర్ల వైఫల్యాలు కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విశ్లేషించుకోవాలి అని అందుకు తగ్గట్టుగా కార్యాచరణ రూపొందించుకోవాలని కోరారు . ట్రాన్స్ఫార్మర్ల రిపేర్లు పెంచాలని , ఓవర్ లోడ్ భారం పడకుండా టాంగ్ టెస్టర్ రీడింగ్ తీసుకోవాలని అన్నారు. యూనిక్ పోల్ నంబరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు . 33/11 కెవి ప్రత్యామ్నాయ లైన్ ల విద్యుత్ సరఫరా ద్వారా చాల వరకు అంతరాయాలను తగ్గించవచ్చు అని , త్వరిత గతిన పనులు ముమ్మరం చేయాలనీ వివరించారు. ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఎబి స్విచ్ లు ఆపరేట్ అయ్యేటట్లు చూడాలని, కేవలం అవసరం ఉన్నంత వరకే ఆఫ్ చేసుకొని పనులు చేసుకోవచ్చని తద్వారా అంతరాయాలు తగ్గించుకోవచ్చని తెలిపారు. వ్యవసాయ సర్వీసుల రిలీజ్ వేగవంతం చేయాలనీ అన్నారు రైతుల వద్దకు వెళ్ళి వారి సమస్యలు పరిష్కరించే విద్యుత్ అధికారుల "పొలం బాట" మంచి సత్ఫలితాలు ఇస్తుందని , రైతుల సమస్యలు పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. కెపాసిటర్ బ్యాంకులు పెట్టుకోవాలని వాటి వల్లకలిగే లాభాలను వివరించాలని అన్నారు. రెండు సంవత్సరాల పై బడిన వర్క్ ఆర్డర్స్ పూర్తి చేయాలని అన్నారు . కొత్త సర్వీసుల మంజూరు డిజిటలీకరణ చేయాలనీ అన్నారు. మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేదిశగా పూర్తిస్థాయి నిబ్బద్ధతతో వినియోగదారులకు మరింత మెరుగైన సేవలనందించడానికి ప్రతి ఒక్కరు కంకణ బద్దులై పనిచేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డైరెక్టర్లు, బి. అశోక్ కుమార్టి,.సదర్ లాల్, టి . మధుసూదన్, సి.జి.యంలు కె .కిషన్ , రవీంద్రనాథ్ , అశోక్ , హన్మకొండ ఎస్ ఈ కె. వెంకట రమణ , డి .ఈ లు, ఏ.డీఈలు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్పై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి

ప్రభుత్వానికి విజ్ఞప్తి

నవతెలంగాణ-సుబేదారి



తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభు త్వానికి ట్రెంగ తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొం డమల్ల రవి విజ్ఞప్తి చేసారు. తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజి టెడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంగా రెడ్డి జిల్లా ఫరూక్ నగర్, మండల నయాబ్ తహశీల్దార్ ఆనంద్ నాయక్ తహశీల్దార్ కార్యాలయ సిబ్బందిని ఇబ్బందులకు గురిచేస్తూ అసభ్య పదాజాలంతో అనుచిత వ్యాఖ్యలు మాట్లాడిన దానికి నిరసన తెలియజేసిన దానిని చెన్నారావుతహసీల్దార్కు తమరి ద్వారా ప్రభుత్వానికి పంపించామని కోరారు. నిన్న రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలంలో పనిచేస్తున్న నాయబ్ తహశీల్దారు ఆనంద్ నాయక్ కార్యాలయంలో పనిచేస్తున్న గిర్దావర్ లను, సిబ్బందిని కూడా రాత్రింబవళ్ళు పనిచేయించడమే కాకుండా నానా విధాలా ఇబ్బందులకు గురిచేస్తూ ఇష్టం వచ్చినట్లు తిట్టడం కూడా చేసిన దానికి తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాస్ గెజిటెడ్ ససోషియేషన్ (ట్రెంగ) సంఘం శుక్రవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఇదే కాక జులై 12 వ తేదీన రికార్డ్ అసిస్టెంట్ తెడ్డు ప్రశాంత అక్కడి నాయబ్ తహశీల్దారు వెంకటేశ్ వేదింపులు భరించలేక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. కానీ అక్కడ పనిచేస్తున్న నాయబ్ తహశీల్దారు పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు కదా అతనిని అక్కడినుండి కనీసం బదిలీ కూడా చేయలేదని రవి అన్నారు.రెవెన్యూలో పనిచేస్తున్న కింది స్థాయి ఉద్యోగులు ప్రతి రోజు ఉన్నతాధికారులతో ఎంత ఇబ్బంది పడుతూ పనిచేస్తున్నామో అర్థం చేసుకోవాలని ఇలాంటి వారి పై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమములో మండల సర్వేయర్ జి. విద్యశ్రీ, మహ్మద్ ఆంజద్ ఖాన్, డ్యాగాల రాజు, ధరావత్ సంతోష్, కోరే శోభారాణి, మండల నరసింహ స్వామి, చాగంటి శివకోటీ, పడిదేం శ్రీనివాస్,, డ్యాగల నర్సయ్య, కొరివి వెంకన్న తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల్లో ర్యాగింగ్కు పాల్పడితే చట్టపరమైన చర్యలు..



డీసీపీ ఎస్కె.సలీమా

నవతెలంగాణ-హసన్పర్తి

విద్యా సంస్థల్లో ర్యాగింగ్ పేరుతో తోటి విద్యార్థులను వేదింపులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని డీసీపీ ఎస్కే.సలీమా హెచ్చరించారు. మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం యాంటీ ర్యాగింగ్పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఇన్స్పెక్టర్ జవ్వాజీ సురేష్ ఆధ్వర్యంలో ఎస్సార్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.అర్చనారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యా సంస్థలల్లో చదివే ప్రతి విద్యార్థి చదువుతో పాటు సత్ప్రవర్తన కలిగిన విద్యార్థులుగా ఉన్నత లక్ష్యాలతో రాణించాలన్నారు. తల్లిదండ్రుల కన్న కలలను సాకారం చేసేందుకు ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా విశ్వవిద్యాలయాల్లో ర్యాగింగ్ పేరుతో అమాయకులైన తోటి విద్యార్థులపై అఘాయిత్యాలకు పాల్పడడం, వికృత చేష్టలతో విసిగించడం, వినకుంటే దాడులు చేయడం ఇవన్నీ చట్ట పరిధిలో నేరమేనన్నారు. చట్టాన్ని ఎవరు అతిక్రమించినా ఉపేక్షించేది లేదన్నారు. ప్రతి ఒక్కరు చదువు పట్ల శ్రద్ధతో ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాకారం చేసుకునే దిశగా స్నేహపూరిత వాతావరణంలో విద్యను కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ సుజాత, ఎస్సైలు దేవేందర్, సిద్దయ్య, ఎస్సార్ విశ్వవిద్యాలయం, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సంపన్నమైనది ఆదివాసీ సంస్కృతి..

కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా..



సంపన్నమైంది ఆదివాసి సంస్కృతి అని కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో ఉదయం "ప్రపంచ ఆదివాసీ ల దినోత్సవం" సందర్బంగా ఆచార్య ఈసం నారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశం లో పాల్గొని విద్యార్థులను, పరిశోధకులను ఉద్దేశించి ప్రసంగించారు, సంస్కతి పుట్టింది ఆదివాసీ ల నుంచే అన్నారు, కాకతీయ విశ్వవిద్యాలయ పరిధి లో 50 శాతం ఆదివాసి ప్రాంతాలు ఉన్నయి అన్నారు, విశ్వవిద్యాలయం లో ఆదివాసీ విద్యార్థులు సంఖ్య గణనీయంగా పెరుగుతుంది అన్నారు, ఆదివాసీ విద్యార్థులు పరిశోధనల పై శ్రద్ధ పెట్టాలి అన్నారు, కేవలం వ్యవసాయం మాత్రమే జీవన ఆధారం కాకూడదు అన్నారు, ఇతర రంగాలలో కుడా ప్రవేశించి నిపుణులు కావాలి అన్నారు, ములుగు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ. భిక్షపతి రావు మాట్లాడుతూ ఆదివాసీ లు వారి ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలి అన్నారు, మన పూర్వీకులు సాంప్రదాయ పద్దతుల తో వ్యాదులు, రోగాలు నివారణ చేసారు అన్నారు, ఆదివాసీ లు విద్య పై శ్రద్ధ పెట్టాలి అన్నారు, చదువకున్న ప్రతి ఒక్క విద్యార్థి తమ ప్రజల్లో అవగాహనా కల్పించి ప్రభావితులను చేయాలి అన్నారు, విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ ఈసం సారయ్య దొర మాట్లాడుతూ మూలాలను మరువవద్దు అని, చాల శాస్త్రియమైనది మన గోత్ర వ్యవస్థ అని, భావాలూ, ఉద్దేశ్యాలు మంచివి గా ఉండాలి అన్నారు, సభాధ్యక్షులు ఆచార్య ఈసం నారాయణ మాట్లాడుతూ 90 దేశాలల్లో ఆదివాసీ లు ఉన్నారు అని, 30 సంవత్సరాలు గా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని, అటవీ సంపద ను రక్షించే వారు ఆదివాసీ లు అని, ఆదివాసీ లలో అవగాహనా, ఇతర కార్యక్రమాలకు నిధులు పెంచాలి అని అన్నారు, అంతకు ముందు మొదటి గేటు నుంచి ఆదివాసీ కల్చరల్ ర్యాలి ని నిర్వహించి, పతాక ఆవిష్కరణ చేసారు, విద్యార్థులు చే సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యక్షమైన నాగుపాము

మొక్కులు చెల్లించుకున్న భక్తులు

కిటకిట లాడిన ఆలయ ప్రాంగణం

నవతెలంగాణ-హసన్ పర్తి



మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారం నాగుల పంచమి రోజున నాగుపాము ప్రత్యక్షమైంది. దీంతో నాగ దేవతే సాక్షాత్కరించినట్లు భక్తులు భావించడంతో ఈ విషయం గ్రామాల్లో దావణంలా వ్యాపించింది. విషయం తెలిసిన గ్రామస్తులు తండోప తండాలుగా ఆలయానికి చేరుకొని నాగదేవతకు ప్రత్యేక పూజలు చేశారు. నాగమ్మ పుట్ట చుట్టూ చేరి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి గ్రామస్తులను చల్లగా దేవించాలని వేడుకున్నారు. కానీ నాగుపాము పుట్ట చుట్టూ అల్లుకుని నాగదేవత విగ్రహంపై ప్రత్యక్షం కావడం గ్రామస్తులను విస్మయానికి గురి చేసింది. అంతే కాదు నాగుల పంచమి పర్వదినం రోజున ఈ ఘటన చోటు చేసుకోవడం భక్తుల్లో మరింత దైవ భక్తి పెరిగి దైవత్వం చోటు చేసుకోవడం స్థానికులను ఒకింత ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

ఘనంగా నాగపంచమి వేడుకలు

నవతెలంగాణ-శాయంపేట:

మండల పరిధిలోని 24 గ్రామాలలో శ్రావణ శుక్రవారం నాగపంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు. తహరాపూర్ లోని నాగేంద్ర స్వామి ఆలయంలో, శాయంపేటలోని శ్రీ మత్స్యగిరి స్వామి, శివ మార్కండేయ, పెద్దకోడపాక లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాల ప్రాంగణంలోని నాగమయ్య ఆలయాల వద్ద పుట్టలను పూలతో ప్రత్యేక అలంకరణ చేశారు. మహిళలు ప్రత్యేక పూజలు చేసి పుట్టలో పాలు పోసి తమ భక్తిని చాటుకున్నారు. చల్లంగా చూడాలని వేడుకున్నారు. ఆలయ అర్చకులు ఆరుట్ల కష్ణమాచార్యులు, మార్త రాజకుమార్, అనుదీప్ శర్మలు నాగేంద్ర స్వామి విగ్రహాలకు పంచామతాలతో అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లు బాసాని సూర్య ప్రకాష్, సామల బిక్షపతి, భక్తులు పాల్గొన్నారు.



పరిసరాల పరిశుభ్రతతోనే మెరుగైన ఆరోగ్యం: డీఎంవో

నవతెలంగాణ-హసన్పర్తి

పరిసరాల పరిశుభ్రతతోనే మేరుగైన ఆరోగ్యమని జిల్లా మైనారిటీ అధికారి, మండల స్పెషలాఫీసర్ మేన శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం ఐదవ రోజు వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని మల్లారెడ్డి పల్లి, సిద్ధపూర్, బైరానపల్లి గ్రామాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోవాలని, ఇంటి ఆవరణలో మొక్కలు పెంచి భావితరాలకు ఆక్సిజన్ అందించి ప్రాణభిక్ష పెట్టాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివద్ధి అధికారి ప్రవీణ్ , ఏపీవో విజయలక్ష్మి, రాంచంధర్, సృజన అంగన్వాడి టీచర్లు, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీతంపేటలో వైభవంగా మహంకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-హసన్పర్తి



మండలంలోని సీతంపేటలో శుక్రవారం మహంకాళి అమ్మవారి పున:ప్రతిష్టాపన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అమ్మవారి నూతన విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయంలో ప్రతిష్టించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు నిష్ఠతో అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిర్ర స్వప్నతిరుపతి, కుల పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఎస్యూజిల్లా అధ్యక్షులుగా మంద సురేష్ ఎన్నిక

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామానికి చెందిన మంద సురేష్ ను బహుజన స్టూడెంట్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర కన్వీనర్ మంద శశి కుమార్ శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ గతంలో డివైఎఫ్ఐ గా పది సంవత్సరాలు విద్యార్థి, నిరుద్యోగ సమస్యలపై, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు చేస్తూ, విద్యార్థులకు న్యాయం చేకూర్చే విధంగా పోరాటం చేశానని తెలిపారు. అణగారిన వర్గాల, పేద విద్యార్థుల కోసం 25శాతం ఉచిత చదువు విద్య అమలు చేకూర్చేందుకు, అధిక ఫీజులు నియంత్రపైన, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు, విద్యార్థులకు ప్రతి సమస్య పైన న్యాయం చేకూర్చాలని బహుజన వాదం ఎత్తుకున్నట్లు తెలిపారు. తన ఎంపికకు సహకరించిన రాష్ట్ర కమిటీ పాలకవర్గానికి సురేష్ ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు.

రాజు మోరేకు ఎంఫిల్ డిగ్రీ ప్రధానం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయ తెలుగు విభాగ పరిశోధకుడు రాజు మోరే కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహ చారి ఎం.ఫిల్. డిగ్రీ ని ప్రకటించారు, రాజు మోరే "బి.ఎస్ రాములు "చూపు" నవల ఒక పరిశీలన అనే అంశం పై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య వి. శ్రీదేవి పర్యవేక్షణలో పూర్తి చేసారు, హనుమకొండ జిల్లా, శాయంపేట మండలం, గట్ల కనపర్తి గ్రామానికి చెందినవారు కళాశాలలో తెలుగు అధ్యాపకుడిగా విధ నిర్వర్తిస్తున్నారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు రాజు మోరే ని అబినందించారు.

గిరిజన హక్కుల దినాన్ని విస్మరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

వీరన్న నాయక్, తెలంగాణ గిరిజన సంఘం కార్యదర్శి

నవతెలంగాణ-నయీమ్ నగర్



గిరిజన తెగలు ఆగస్టు 9న ప్రపంచ గిరిజన హక్కుల దినంగా జరుపు కోవాలని తెలంగాణ గిరిజన సంఘం కార్యదర్శి వీరన్ననాయక్ అన్నారు. శు క్రవారం ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ఆయన మాట్లా డుతూ..1994లో ఐక్యరాజ్యసమితి తీర్మానం చేసిందని, ఆదివాసి గిరిజన తెగల హక్కులను రక్షించడం, సమాజ పరిణామ క్రమంలో తెగలు నిర్వహించిన పాత్రను గుర్తించడం, పర్యావరణ పరిరక్షణకు వారి మద్దతును కోరడం, స్వయం పాలనాధికారంలో భాగస్వాములుగా చేయడం, ఉమ్మడి సంస్కృతి, జీవన విధానం, భాష ఆచార వ్యవహారాలను గౌరవించడం విద్యా, ఆరోగ్యంతో పాటు అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు పాలక ప్రభుత్వాలు కృషి చేయాలని చెపుతూ గిరిజన తెగలు తమ హక్కులను సాధించుకునేందుకు ఆగస్టు 9న గళమెత్తాలని ఐక్యరాజ్యసమితి తీర్మానంలో పేర్కొన్నదన్నారు. .ఈ కార్యక్రమంలో పాల్గొన్న గిరిజన సంఘాల నాయకులు, హనుమకొండ జిల్లా గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వి వీరన్న నాయక్, అధ్యక్షుడు పల్లకొండ. శ్రీకాంత్, మరియు ఈ సదస్సుకు వక్తగా ఆంగోత్ .వినోద్ నాయక్, బంజారా సంఘాల నాయకులు ,నునావత్. జవహర్ నాయక్ , భూక్యా శ్రవణ్ నాయక్, ఎల్హెచ్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, అజ్మీర వెంకట్ నాయక్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ,రాష్ట్ర నాయకులు , సిద్ధు నాయక్ సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు, కేయూసీ పీహెచ్డీ స్కాలర్ బి.రమేష్, ఎం. వెంకట్ నాయక్ గిరిజన విద్యార్థి సంఘం నాయకులు, ఈరియా నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు, శ్రీనివాస్ నాయక్ లంబాడా స్టూడెంట్ ఆర్గనైజేషన్ నాయకులు, రాజేష్ స్వామి, లాలు, తిరుపతి, జగన్ ధరావత్ మేష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్కు మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఆంధ్రప్రభ రిపోర్టర్ రంగు శ్రీధర్ తల్లి చెన్నమ్మ (75) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మరణించింది. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సందర్శించి ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, మాజీ చైర్మన్ దూదిపాల రాజిరెడ్డి, మాజీ సర్పంచులు అరికిళ్ళ ప్రసాద్, మస్కే సదయ్య నాయకులు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

సోలార్ బ్యాటరీలు దొంగిలించిన గుర్తు తెలియని వ్యక్తులు

పోలీస్స్టేషన్లో ఫిర్యాదు

నవతెలంగాణ-పాలకుర్తి



గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ దీపాలకు చెందిన బ్యాటరీలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లావుడియా భాస్కర్ అన్నారు. శుక్రవారం భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం పాలకుర్తి మండలంలోని దుబ్బ తండా కె గ్రామపంచాయతీ పరిధిలోగల నాలుగు సోలార్ లైట్ల బ్యాటరీలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించడంతో సుమారు లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని తెలిపారు. సోలార్ స్తంభాలకు బ్యాటరీలు లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. బ్యాటరీలను దొంగిలించిన దుండగులను వెంటనే పట్టుకోవాలని భాస్కర్ పోలీసులను కోరారు. గుర్తుతెలియని దుండగులు బ్యాటరీలను దొంగిలించడంతో తండాలో వీధులు అంధకారంలో ఉన్నాయని తెలిపారు.